# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

సోమవారం
01.12.2025


# రాష్ట్ర కమిటీ సభ్యునిగా అంజా గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక

**నీలగిరి వార్త నారాయణఖేడ్ నవంబర్ 30 :**

గతనెలలో సూర్యాపేటలో 28,29, 30 తేదీలలో జరిగిన తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభలు జరిగాయి.ఈ మా సభలో కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉన్న అంజా గౌడ్ ను ఏకగ్రీవంగా రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అంజా గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత రక్షణ కోసం గీత కార్మికుల ఉపాధి కోసం గౌడ్ల కులస్తుల కోసం నిరంతరం కృషి చేస్తా అని అన్నారు ప్రభుత్తం ద్వారా వచ్చే పథకాల కోసం తన వంతు కృషి చేస్తా అన్నారు కల్లు గీత కార్మికులకు ప్రభుత్వం పథకాలు ప్రవేశ పెట్టాలని అన్నారు .నన్ను రాష్ట్ర కమిటీలో సభ్యునిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీకి సభ్యులకు నాయొక్క అభినందనలు తెలియ జేయు చున్నాను రాష్ట్ర సభ్యునిగా ఏనుకున్నందుకు మరిన్ని బాధ్యతలు పెరిగాయి అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ఎంవి రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు ,రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, రాష్ట్ర కమిటీకి ఎన్నికయిన జిల్లా అధ్యకులు ఆశాన్న గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్నా గౌడ్,లకు కృతజ్ఞతలు తెలిపారు.




# జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

## జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టి లో వుంచుకొని నెల రోజుల పాటు (డిసెంబర్ 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ. శ్రీ. యం. రాజేష్ చంద్ర తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలి పినారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# నాగిరెడ్డిపేటలో ఘనంగా వెంకట్ ఖ్వాజా దర్గా ఉత్సవాలు

## కులమతాలకు అతీతంగా పాల్గొన్న వేలాదిమంది భక్తులు.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**



నాగిరెడ్డిపేట మండలంలోని ఆత్మకూరు గ్రామంలో ఉన్న వెంకట్ ఖ్వాజా దర్గా ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ ఉత్సవాలను మెదక్ జిల్లా, వట్‌పల్లి మండల కేంద్రంలోని వెంకట్ ఖ్వాజా దర్గా పీఠాధిపతి ముకుందరావు చిష్తీ ఆధ్వర్యంలో నిర్వహించారు.గంధం, చాదర్లతో భారీ ఊరేగింపుఉత్సవాల సందర్భంగా ఆత్మకూరు గ్రామం నుంచి భక్తులు భారీ ఊరేగింపుగా గంధం మరియు చాదర్‌లను దర్గాకు తీసుకొచ్చారు. దర్గాపై వాటిని భక్తి శ్రద్ధలతో సమర్పించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ దర్గా ఉత్సవాలకు కుల మతాలకు అతీతంగా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రార్థనల్లో పాల్గొన్నారు. భక్తులంతా శాంతి, సౌభాగ్యాలు కలగాలని కోరుకుంటూ ప్రత్యేక మొక్కుబడులు చెల్లించుకున్నారు.ప్రార్థనల అనంతరం ఖవ్వాలీ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు విస్తృతంగా అన్నదానం ఏర్పాటు చేశారు.పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమాలలో స్థానిక మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డితో పాటు, వెంకట ఖ్వాజా భక్తులు మరియు నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ తస్లీం చిష్తీ గులాం మహ్మద్ ఖాజా చిష్తీ,పెంటయ్య చిష్తీ,వెంకట్ రాంరెడ్డి,వసంత్ రెడ్డి,భూంరెడ్డి, సుభాన్ రెడ్డి సాయులు యుగంధర్ రెడ్డిసహజసాధనంద ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అంతం అభివృద్ధి నా పంతం

## దోమకొండ గ్రామం అభివృద్ధి నాయొక్క లక్ష్యాన్ని సర్పంచ్ కి పోటీ చేస్తున్న గర్దాస్ శేఖర్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త...**



దోమకొండ సర్పంచ్ గా పోటీ చేస్తున్న నేను అవినీతికి దూరంగా పైసా ఖర్చు లేకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. దోమకొండ పద్మశాలి సంఘం అధ్యక్షులుగా, వార్డు సభ్యునిగా, దోమకొండ వీడిసి ఉపాధ్యక్షుడిగా, దోమకొండ ప్రభుత్వ కాలేజీ ప్రెసిడెంట్ గా పనిచేశాను.మురికి కాల్వ సమస్యలు, వీధిలైట్ల సమస్యలు, మంచినీటి సమస్యలు, పారిశుద్ధ్య సమస్యలపై చిత్తశుద్ధితో పని చేస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మూల సిద్ధాంతమైన అవినీతి రహితంగా పేదలకు కార్మికుల అండగా ఉంటాను .జనసేన పార్టీ మద్దతు ప్రకటించింది. ప్రజా సమస్యలు అవినీతి లేకుండా న్యాయబద్ధంగా పరిష్కారానికి కృషి చేస్తా. మీ విధేయుడు. పద్మశాలి ముద్దుబిడ్డ. గర్దాస్ చంద్ర శేఖర్ సీనియర్ జర్నలిస్ట్ మాజీ వార్డు సభ్యులు మాజీ పద్మశాలి సంఘం అధ్యక్షులు.మాజీ విడిసి ఉపాధ్యక్షులు. గా పనిచేసినటువంటి అనుభవం ఉన్న నాయకుడు గర్దాస్ శేఖర్. గత 25 సంవత్సరాల నుండి గ్రామంలో ఎవరికి సమస్య వచ్చిన వారి సమస్యగా భావించి అందరికీ అందుబాటులో ఉండే నాయకుడు. మరియు గత పాలకులు చేసినటువంటి అభివృద్ధి ఎక్కడైనా నిలిచి పోయిన దానిని కూడా పూర్తి చేస్తానని మరియు గ్రామస్తులు సహకారంతో కుల సంఘాల సహకారాలతో యువజన సంఘ సహకారాలతో దోమకొండ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని సర్పంచ్ గా పోటీ చేస్తున్న గర్దాస్ శేఖర్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

# జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో యువతను నిలుపడమే లక్ష్యం - ఎన్.బలరామ్..






**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

జాతీయ అంతర్జాతీయ స్థాయిలో సింగరేణి ప్రాంతంలో విద్యావంతులైన యువతి యువకులను పోటీ పడేలా తీర్చిదిద్దేందుకు సింగరేణి తరపున కృషి చేస్తున్నట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. దేశ, విదేశాల్లో విద్యా, ఉపాధి అవకాశాల పై అవగాహన కల్పించడం, స్ఫూర్తి దాయకమైన వ్యక్తుల సందేశాల ద్వారా ఉన్నత లక్ష్యాలను ఎంచుకునేలా ప్రేరణ నింపేందుకు వీలుగా చెమట చుక్కలకు తర్ఫీదు పేరిట వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ఆదివారం కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.ఓ.ఎ క్లబ్, రుద్రంపూర్ నందు “చెమట చుక్కలకు తర్ఫీదు” పై అవగాహన కార్యక్రమంలో ఎన్.బలరామ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జాబ్ మేళాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా ఈ కార్యక్రమం ద్వారా ప్రతి భావంతులైన యువత వద్దకు విషయ నిపుణులను తీసుకొచ్చి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో నిపుణులు, క్లౌడ్ సీల్స్ సంస్థ సీ.ఈ.వో శ్రీనివాస్ పల్లె మాట్లాడుతు సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో వినూత్నమైనది అని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన సత్తా చాటేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. తాను సింగరేణి విశ్రాంత కార్మికుడి బిడ్డనే అని, ఇప్పుడు లండన్ లో కార్యకలాపాలు నిర్వహించే కంపెనీని నిర్వహిస్తున్నాని తెలిపారు. శ్రమ శక్తికి నైపుణ్యాలను జోడించడం ద్వారా లక్ష్యాలను చేరుకోవడం సాధ్యమవుతుందని స్ఫూర్తిదాయక సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా డైరెక్టర్ ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ ఎం. తిరుమల రావు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం నుండి వాసిరెడ్డి సీతారామయ్య, త్యాగరాజన్, నర్సింహా రావులు, కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజు, జిఎం జి.వి కిరణ్ కుమార్, ఎస్.ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, డి.జి ఎం జీ.వి మోహన్ రావు, డి.జి.ఎం ఎన్. యోహాన్, డి.జి.ఎం జె. క్రిస్టఫర్, డి.జి.ఎం బి.శివకేశవరావు, సీనియర్ పి.ఓ మజ్జి మురళి, ఫైనాన్స్ మేనేజర్ ఎం.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దైవాంశ సంభూతుడు గడ్డం వివేక్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు కుల సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఘనంగా జరిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గుంట శ్రీశైలం ఆధ్వర్యంలో ఆదివారం నార్లపూర్ గ్రామంలో నీరు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నేత సోతుకు సుదర్శన్, పుల్లూరి లక్ష్మణ్, గడ్డం రజిని, మంద తిరుమల్ రెడ్డి అధ్వర్యంలో సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేకులు కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఉపేందర్ గౌడ్, శ్రీశైలం, సుదర్శన్, తిరుమల్ రెడ్డి మాట్లాడుతు మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాకా ఆశయ సాధనలో అంబేద్కర్ కలశాల ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యను అందించిన విద్య విప్లవం వివేక్ అని అన్నారు. వైద్యుడిగా దేశ విదేశాల్లో స్థిరపడే అవకాశాలు ఉన్న వదులుకుని కార్మికులకు, శ్రామికుల కొరకు దేశ వ్యాప్తంగా పరిశ్రమలు స్థాపించి ఉపాధి అవకాశాలు అందించిన పారిశ్రామిక విప్లవం వివేక్ అని అన్నారు. గ్రామాల్లో ఎండిన గొంతులు తడిపేందుకు నీటి వసతులు కల్పించి, దేవాలయం లాంటి విద్యాలయాలలో నిరుపేద విద్యార్థుల కోసం సొంత ఖర్చులతో అనేక సదుపాయాలు అందిస్తున్న దైవాంశ సంభూతుడు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అని అన్నారు. మంత్రి అడుగుజాడల్లో సాగుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు



ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాగిడి రామ్ రెడ్డి, అంకం రాజ్ కుమార్, చేగుంట శంకరన్న, కత్తి రమేష్, బూనేని రాజ్ కుమార్, ఎండి జమీల్ ఖాన్, ఎండి హఫీజ్, సోతుకు ఉదయ్, మంకు రమేష్, ఎండి సుకుర్, బుర్ర ఆంజనేయులు, బండి శంకర్ గౌడ్, మంతెన భూమయ్య, మహంతు అర్జున్, మాయ తిరుపతి, నర్సోజి, ఎర్ర రాజు, కడలి శ్రీనివాసరావు, తుంగపిండి విజయ్, ఇసాక్ చోటు, రాయబారపు కిరణ్, అందుగుల లక్ష్మణ్, విజయ్, కవిత, స్వరూప, లక్ష్మి, సామ్యూల్, ఏడుకోల పవన్, జావిద్ ఖాన్, కూకట్ల తిరుపతి, నీరటి వెంకటేష్, శివ రామకృష్ణ, రాజేష్, గట్ల సారంగపాణి, బ్యాండ్ షరీఫ్, లక్ష్మణ్, రాంసాని సురేందర్, సోదారి తిరుపతి, నూతి అంజి పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం నామినేషన్లు స్వీకరించాలి ఎంపీడీవో తాహెరా బేగం ఆదేశాలు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**

నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మొదలైన నేపథ్యంలో, నామినేషన్ల స్వీకరణ పక్రియలో తప్పులకు ఆస్కారం లేకుండా, నిబంధనల ప్రకారం పారదర్శకంగా వ్యవహరించాలని ఎంపీడీవో తాహెరా బేగం సిబ్బందిని ఆదేశించారు.

**మండలంలో ఏర్పాట్లు:**

మండలంలోని మొత్తం 31 గ్రామ పంచాయితీలు, 246 వార్డులకు ఎన్నికలు జరుగుతున్నాయి. నామినేషన్లను స్వీకరించడానికి మండలంలో 8 నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 10:30 గంటలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైంది.

**అధికారుల పర్యవేక్షణ:**

మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ కేంద్రాల్లో ఏర్పాట్లు, సిబ్బంది పనితీరును ఎంపీడీవో తాహెరా బేగం స్వయంగా పరిశీలించారు. ఆమె పలు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించి, ఎటువంటి లోపాలు లేకుండా ప్రక్రియ సజావుగా జరిగేలా పర్యవేక్షించారు.



# తెలంగాణ ఖ్యాతిని పెంచిన లింగంపల్లి విద్యార్థి షేక్ అక్బరుద్దీన్

## నేషనల్ ఫైటింగ్ కరాటేలో వరుసగా మూడో గోల్డ్ మెడల్.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా, లింగంపేట్ మండలం, లింగంపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి షేక్ అక్బరుద్దీన్ (తండ్రి: షేక్ కాజోద్దీన్) రాష్ట్ర ఖ్యాతిని జాతీయ స్థాయిలో చాటాడు. హైదరాబాద్‌లో ఈరోజు జరిగిన ఓపెన్ నేషనల్ ఫైటింగ్ కరాటే మరియు కుంగ్‌ఫూ పోటీలలో అక్బరుద్దీన్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. ఈ టోర్నమెంట్‌లో అతను ఫైటింగ్ కరాటే విభాగంలో మొదటి బహుమతి మరియు మూవ్‌మెంట్ విభాగంలో కూడా మొదటి బహుమతి సాధించాడు.లింగంపల్లికి చెందిన అక్బరుద్దీన్ ప్రస్తుతం కామారెడ్డిలోని జీవధాన్ పాఠశాలలో చదువుతున్నాడు. ఇతను మార్షల్ ఆర్ట్స్‌లో మాస్టర్ మొయినుద్దీన్ వద్ద శిక్షణ తీసుకుంటున్నాడు.వరుసగా మూడో విజయం:ఈ విజయం అక్బరుద్దీన్‌కు అత్యంత ప్రత్యేకమైనది. వరుసగా మూడో సంవత్సరం జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్స్ సాధించడం విశేషం. గత సంవత్సరం కూడా ఇతను గోల్డ్ మెడల్ గెలుచుకున్నాడు.సహకారం అందించిన అంతర్జాతీయ ఫైటర్ అక్బరుద్దీన్ విజయాల వెనుక హైదరాబాద్‌కు చెందిన అంతర్జాతీయ ఫైటర్ మొహమ్మద్ కరీం సహకారం, ప్రోత్సాహం ఉంది.



# పుష్కరాల లోపు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి పదంలో పనిచేస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు పంచాయతీ డిపార్ట్మెంట్ నా బోర్డ్ నిధుల 2. 7 కోట్ల నిధులతో మంజూరు కాబడిన బీటీ రోడ్డును 3.7 కిలోమీటర్లు పెనక నమెట్ట నుండి కుమార దేవం వెళ్లే రోడ్డుకు కూటమి నాయకులతో కలిసి ఆది వారం పెనకనమెట్ట మడగు వద్ద ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేశారు.ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఈ రోడ్డు గుంతలు కూడా పూడ్చలేదు అని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి పథంలో పనిచేస్తుందని ఈ రోడ్డు గురు కుల పాఠశాల వెళ్లే రోడ్డుని నిత్యం రైతులు గ్రామస్తులు విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ రోడ్డు ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు 2027 పుష్క రాల లోపే కొవ్వూరు నియోజకవర్గం లో రోడ్లు ఇతర సమస్యలు పరిష్కరిస్తామని



ఆయన తెలిపారు.అనంతరం కుమార దేవం గ్రామంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల / జూని యర్ కాలేజ్ ని శాసనసభ్యులు కూటమి నాయకులు తో కలిసి సందర్శించారు విద్యార్థులతో మాట్లాడి వారి యొక్క వసతి , భోజన సదుపాయాలు, సబ్జెక్ట్స్ గురించి తదితర అంశాలను విద్యార్థులను అడిగి వారితో మాట్లాడారు కళాశాల ప్రిన్సిపల్ మేరీ హౌరమ్మ ని విద్యార్థులకు కి ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురా వాలని అన్నారు ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ మద్ది పట్ల శివరామకృష్ణ ఏఎంసీ చైర్మన్ నాదెండ్ల శ్రీరామ్ సర్పంచి మేకల శీను జడ్పిటిసి బొంత వెంకటలక్ష్మి ఎంపీటీసీ పసలపూడి తాతారావు సొసైటీ చైర్మన్లు గారపాటి రామకృష్ణ సుంకర సత్తిబాబు కొవ్వూరు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు బేతిననారాయణ బిజెపి రూరల్ మండల అధ్యక్షులు దేగల సునీత శ్రీ గండి పోచమ్మ ఆలయ చైర్మన్ సుంకవల్లి వెంకటేశ్వరరావు గోరిజాల సురేష్ వటి కూటి వెంకటేశ్వరరావు ఎలమర్తి రాం బాబు కేవీకే రంగారావు మురమళ్ళ సత్యనారాయణమూర్తి జనసేన సీనియర్ నాయకులు అచ్యుత రాయుడు పంచా యతీరాజ్ అధికారులు కూటమి నాయ కులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ సభ్యుల అద్వర్యంలో ఎలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్, ఆటో యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఆటో యూనియన్ సభ్యులతో కలిసి హెచ్.సియు యూనివర్సిటీ వద్ద గల ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అమ్మవారి కృపతో అందరు బాగుండాలి అని సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని ఆయన కోరారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, పోలీస్ అధికారులకి సహకరిస్తూ యూనియన్ సభ్యులు కలిసికట్టుగా ఉంటూ మన యూనియన్ ని ముందుకి నడపాలి అని కోరారు. యూనియన్ ఏరియాస్ ఐఐఐటి, ఇన్ఫోసిస్, గచ్చిబౌలి, విప్రో రంగారెడ్డి డిస్ట్రిక్ట్.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్, లీగల్ అడ్వైసర్ కే. ఎన్. రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ వాకిటి శంకర్, జనరల్ సెక్రటరీ గడ్డం శ్రీనివాస్, కోశాధికారి జంగయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు డివిజన్ జనరల్ సెక్రటరీ రవీందర్ గౌడ్, శ్రీశైలం యాదవ్, టీ. బీమేష్, బాలరాజు, గంగాధర్, కృష్ణ, బషీద్, యాదయ్య, రాజు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు అంకిత్ జన్మదిన వేడుకలు

### - కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, అభిమానులు

**తాండూరు,నవంబర్30నీలగిరివార్త :**

ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు అంకిత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, అభిమానులు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.



కేక్ కట్ చేస్తున్న అభిమానులు

## డిసెంబర్ 3న హాలో ఉద్యమకారులారా కళాకారులారా చలో హైదరాబాద్

### తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యాలయం వేములవాడ నం దు జరిగిన సమావేశంలో ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమం తొలి అమరుడు శ్రీకాంతచారిని యాది చేసు కుంటూ 16వ, వర్ధంతి సందర్భంగా తేదీ:3 డిసెంబర్ బుధవారం హైదరాబాద్ లోని అష్టలక్ష్మి కమాన్ అల్కాపురి నుండి ఎల్బీనగర్ లోని శ్రీకాంతచారి విగ్రహం వరకు పాద యాత్రను విజయవంతం చేయగలరని కోరు చున్నాము 33 జిల్లాలలోని ఉద్యమకారులు కళాకారులు కన్వీనర్లు మండల కన్వీనర్ లు అధ్యక్షులు కోఆర్డినేటర్లు కవులు రచయితలు సాహితీవేత్తలు గాయకులు మహిళా కళాకారిని మణులు పాల్గొనుటకు జిల్లాల లోని అధ్యక్షులు పూర్తి బాధ్యతలు తీసుకొని అందర్నీ పాల్గొనుటకు కృషి చేయగలర ని కోరుచున్నాము కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు గడ్డం సుధాకర్ వెన్నమల్ల వెంకటేష్ మొదలగు కళాకారులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల కల్పనే నిజమైన అభివృద్ధి

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ఈరోజు 132 - జీడిమెట్ల డివిజన్ వసంత్ విహార్ కాలనీలో దాదాపు 35 లక్షల రూపాయల నూతనంగా నిర్మించిన రెండు సీసీ రోడ్లను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజా సంక్షేమం, నియోజకవర్గంలో మౌలిక వసతులు కల్పనే నిజమైన అభివృద్ధి అని అన్నారు. గత పన్నెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయలు వెచ్చించి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పరిచామని అన్నారు. రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దేవేందర్ బాబు, ఉపాధ్యక్షులు రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వేణు, సభ్యులు మానస్, శ్రీధర్, అరుణ్, సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, మాధవ్ రెడ్డి, కుంట వేణు, శ్రీకాంత్, విజయ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు సేవ చేయాలన్నదే నా ఉద్దేశం

### అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా

### ఎల్లకొండ గ్రామ సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేసిన కొండల్ యాదవ్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

నవాబుపేట మండలం ఎల్లకొండ గ్రామం నుండి సర్పంచిగా నామినేషన్ వేసిన కొండల్ యాదవ్ ప్రజలకు సేవ చేయాలన్నదే నా ఉద్దేశమని కొండల్ యాదవ్ అన్నారు. ఆదివారం కొండలు యాదవ్ వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామ సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కొండల్ యాదవ్ మీడియా తో మాట్లాడుతూ, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తూ గ్రామ అభివృద్ధికి పాటు పడతానని అన్నారు. ఎల్లకొండ గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదిస్తే గ్రామంలో వీధి దీపాల సమస్య లేకుండా చూస్తానని, సీసీ రోడ్లు వేయిస్తానని, గ్రామంలో అండర్ డ్రైనేజీ సమస్య లేకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా కష్టపడి పని చేస్తానని అన్నారు.



## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

దుండిగల్ మున్సిపాలిటీ సారెగూడెంలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వార్షికోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు సాయి యాదవ్, రాము గౌడ్, బీఆర్ఎస్ మునిసిపల్ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, వార్డు ప్రెసిడెంట్ సుదర్శన్ ముదిరాజ్, సీనియర్ నాయకులు వేణు గౌడ్, నాయకులు సత్యనారాయణ, లక్ష్మి నారాయణ, నాగార్జున, శంకర్, సదానంద్, బాలరాజ్, యాదగిరి, సత్యనారాయణ, భిక్షపతి మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## హయత్ నగర్ లో ఘనంగా వివి కారు వాషింగ్ సెంటర్ ప్రారంభోత్సవం

**హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్30):**

యువత స్వశక్తితో ఎదగాలని స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. అదివారం డివిజన్ లోని కట్ట మైసమ్మ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వివి కారు వాషింగ్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తో పాటు బిఆర్ఎస్ పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగోని శ్రీధర్ గౌడ్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్ లతో పాటు హయత్ నగర్ ఇన్ స్పెక్టర్ పల్సం నాగరాజు గౌడ్ లు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వశక్తితో ఎదిగేందుకు ఆసక్తి చూపుతుండటం అభినందనీయమన్నారు. వినియోగదారులకు మంచి నాణ్యమైన సేవలను అందిస్తూ వారి మన్నలను పొంది దిన దిన అభివృద్ధి చెంది మరిన్ని ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.







## సన్ రైస్ టైర్ వరల్డ్ అగ్నిప్రమాద ఘటనా స్థలాన్ని పరిశీలించిన భరత్ సింహా రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ సన్ రైస్ టైర్ వరల్డ్లో మొన్న తెల్లవారుజామున 4 గంటలకు జరిగిన భారీ అగ్నిప్రమాదంతో టైర్లు, మెషినరీ పూర్తిగా దగ్ధమై జరిగిన భారీ నష్టాన్ని పరిశీలించేందుకు, కార్ సెంటర్ యజమాని వెంకట్ రెడ్డి గారిని మరియు అక్కడి వర్కర్స్ను కాలనీ వాసులతో కలిసి పరామర్శించి, అగ్నిప్రమాదం జరిగిన ఘటనా స్థలాన్ని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్శనలో కాలనీ అధ్యక్షులు నారాయణ, సతీష్ చక్రవర్తి, ఉమాపతి, వెంకట్ రెడ్డి, ఎం.ఎన్. రెడ్డి, నగర్ అధ్యక్షులు శ్రీకాంత్, శంకర్, ఎశ్వంత్, కోటేశ్వర్ రెడ్డి, శ్రవణ్ బోస్, శ్రీకాంత్, రోహిత్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## యోగ తో ఆరోగ్యం, ఆనందం

### - నాలుగోసారి విజయవంతంగా కొనసాగిన 5 కే ఎం రన్

**తాండూరు,నవంబర్30 నీలగిరివార్త:**

యోగ తో ఆరోగ్యంతో పాటు, ఆనందం కలుగుతుందని పతాంజలి యోగ సమితి తాండూరు డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ తెలిపారు. ఆదివారం పతాంజలి యోగ అధ్వర్యంలో అంతారం వై జెంక్షన్ నుండి హిందూర్ వరకు 5 కే ఎం రన్ కొనసాగింది. 5 కే ఎం రన్ లో యువకులు, అధికారులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు ఉత్సహంగా పాల్గొన్నారు. ప్రతి రోజు యోగ తో పాటు వాకింగ్, జాకింగ్, రనింగ్ చేయడం ఎంతో ఆరోగ్యం అని గురూజీ ప్రవీణ్ తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంతో ఉండాలంటే యోగ తప్పనిసరిగా చేయాలన్నారు. యోగ వల్ల ఆరోగ్యంగా ఉండటంతో పాటు మనస్సు ప్రశాంతత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యోగ సభ్యులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు, ఉద్యోగులు, యూవకులు తదితరులు పాల్గొన్నారు.



పతాంజలి యోగ ఆధ్వర్యంలో 5% రన్

# భవిష్యత్తులో బీవీఆర్ఐటీ క్వాల్‌కామ్ భాగస్వామ్యం లో మరిన్ని ఆవిష్కరణలు

## బీవీఆర్ఐటీ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలోదశాబ్ది ఉత్సవాలు

**నీలగిరి వార్త ప్రతినిధి**
**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

బీవీఆర్ఐటీ హైదరాబాద్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల క్వాల్‌కామ్ మెంటర్‌షిప్ ప్రోగ్రామ్ దశాబ్ది ఉత్సవాలను 29 నవంబర్ 2025న అత్యంత వైభవంగా నిర్వహించింది. ఈ ప్రత్యేక వేడుకకు చైర్మన్ శ్రీ కె.వి. విష్ణు రాజు, వైస్ చైర్మన్ రవి చంద్రన్ రాజగోపాల్, ప్రిన్సిపాల్ డా. కె.వి.ఎన్. సునీత మరియు ప్లేస్‌మెంట్స్ డైరెక్టర్ సతీశ్ చంద్ర లు హాజరై కార్యక్రమాన్ని మరింత ప్రాముఖ్యవంతం చేశారు. క్వాల్‌కామ్ నుండి సుధీర్ కుమార్ మరియు నితిన్ శర్మ ప్రధాన అతిథులుగా విచ్చేసి విద్యార్థులతో తమ అనుభవాలు పంచుకున్నారు. అదనంగా క్వాల్‌కామ్ సంస్థకు చెందిన పలువురు ఇంజినీర్లు, మేనేజర్లు మరియు డైరెక్టర్లు కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. డీన్ అకాడెమిక్స్ డా. జె. నాగ విష్ణు వర్ధన్ గత పది సంవత్సరాలుగా క్వాల్‌కామ్‌తో కలిసి కళాశాల సాగించిన విజయం సాధనల ప్రయాణంపై సమగ్ర నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజ్‌మెంట్, ప్రిన్సిపాల్ మరియు ప్లేస్‌మెంట్ టీమ్, విద్యార్థులు మరియు అధ్యాపకులకు అందించిన మార్గదర్శకత్వం, మెంటరింగ్ అవకాశాలు మరియు సహకారానికి క్వాకెరీస్ క్వాల్కమ్ టీమ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న క్వాల్‌కామ్ ప్రతినిధులు కళాశాల విద్యా ప్రమాణాలు, విద్యార్థుల ప్రతిభ మరియు ఇనిస్టిట్యూషన్ అందిస్తున్న సృజనాత్మక వాతావరణాన్ని ప్రశంసించారు.




మెంటర్‌షిప్ ప్రోగ్రామ్‌లో పాల్గొన్న అలుమ్ని మరియు ప్రస్తుత విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, ఈ కార్యక్రమం తమ వ్యక్తిగత మరియు వృత్తిపరమైన అభివృద్ధికి ఎంతగానో దోహదపడిందని, సాంకేతిక నైపుణ్యాల్లో నైపుణ్యం, విశ్వాసం, పోటీల్లో పాల్గొనే అవకాశం మరియు కెరీర్ పురోగతికి అందించిన మార్గదర్శకత ఎంత ముఖ్యమో వివరించారు. ఈ డెసినియల్ సెలబ్రేషన్ విజయవంతంగా ముగిసింది మరియు భవిష్యత్తులో బీవీఆర్ఐటీ క్వాల్‌కామ్ భాగస్వామ్యం మరింత బలపడుతూ విద్యార్థులకు మరిన్ని అవకాశాలు, ఆవిష్కరణలు మరియు శిక్షణా వేదికలను అందిస్తుందని అందరూ ఆకాంక్షించారు.

# బీసీల రాజకీయ యుద్ధభేరి మహా సభలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు

## - మల్లం. వెంకటేశం గౌడ్

**హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్ 30)బీ**

విద్యా ఉద్యోగం రాజకీయ రంగంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు బీసీల ఉద్యమం గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉవ్వెత్తున సాగుతున్నటువంటి పోరాటంలో రా బోవు శీతాకాల సమావేశంలో ఢిల్లీ లోని జంతర్ మంతర్ లో మహా ధర్నాలో పాల్గొని పార్లమెంట్ నీ స్థంబింబచేయడానికి ప్రతి ఊరు నుండి బీసీ బిడ్డలు రావాలని మన తరువాత తాతలు, తండ్రులు దొరల పాలనలో ఊడిగం చేసినం ఇక చాలు చాలు రాబోయే మన బీసీ తరానికి అన్యాయం జరగకుండా ఉండాలంటే ప్రతి బీసీ బిడ్డా కూడా మొక్కవోణీ ధైర్యం, దీక్ష తో పాల్గొని మేమెంతో మాకంత అనే నినాదం తో శీతాకాలం పార్లమెంటు సమావేశంలో రాష్ట్రం నుంచి ఎన్నికైనటువంటి ఎంపీలందరూ కూడా పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్స్ గురించి నిన్దించాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి ఊరిలో బీసీ బిడ్డ వార్డ్ మెంబెర్స్ సర్పంచ్లను, ఎంపీటీసీ లను జడ్పిటిసి లని గెలిపించుకొని 2028 లో జరిగే సార్వాత్రిక ఎన్నికలలో 60 మంది ఎమ్మెల్యే లని గెలిపించుకుని బీసీ ముఖ్యమంత్రి ని చేసుకొని మేమెంతో మాకంత మీరేంది మాకిచ్చేది మన బీసీ కులాల్లో ఉంది ఈ కార్యక్రమం లో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆర్గనైజయింగ్ సెక్రటరీ గోపినాధన్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# ఎత్రాజ్ పల్లి నుండి సర్పంచి అభ్యర్థిగా నామినేషన్ వేసిన



## కాంగ్రెస్ పార్టీ అభ్యరి మేనేపల్లి శివప్రసాద్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
**నవాబు పెట్ మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని ఎత్రాజ్ పల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మేనేపల్లి శివప్రసాద్ సర్పంచ్ నామినేషన్ వేయడం జరిగిందని అక్కడనుండి మండలంలోని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సంవత్సరాల నుండి సేవ చేసినందుకు పార్టీ తరపున నామినేషన్ వేయడానికి అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ యువతను ప్రోత్సహించడంలో ముందుంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాలు పరిపాలనలో ఉంటుందని పార్టీ నుండి సర్పంచి అభ్యర్థిగా పోటీ చేసి గెలిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో ముందుంటానని గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకొని తీరుస్తానని గ్రామంలో త్రాగునీరు సమస్య మోరీల సమస్య




గ్రామం సంబంధించిన ఎలాంటి సమస్యలైనను వెంటనే తీర్చే విధంగా చర్యలు చేపడతారని శివప్రసాద్ తెలిపారు. గ్రామంలో యువతకు అన్ని విధాలుగా అండగా ఉండి పనిచేస్తానని పెద్దలను మాటను గౌరవిస్తూ ముందుకు సాగుతారని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని ఇప్పటికే ప్రభుత్వం నుండి పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఉచిత బస్సు ఉచిత గ్యాస్ ఉచిత కరెంటు అదే విధంగా మరెన్నో ఉపయోగాలను ప్రభుత్వం చేపడుతుందని గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచిగా గెలిచిన వెంటనే ప్రభుత్వం లో ఉండే సంక్షేమ పథకాలు అన్నిటిని గ్రామ అభివృద్ధికి తీసుకొచ్చి నెరవేరుస్తానని ధీమా వ్యక్తం చేశారు.

# ఇనుముడి ధరించి అయ్యప్ప కొండకి భక్తుల ప్రయాణం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

విశ్వశాస్తా ధార్మిక సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం రోజు మియాపూర్ శివాలయం వద్ద మండల దీక్ష పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వామి దీక్షా మాల ధరించిన స్వాములు రాఘవేంద్ర గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి కొండ కి ఇరుముడి తో బయలుదేరిన విశ్వశాస్తా ధార్మిక సేవా సమితి సభ్యులు మియాపూర్ లోనీ శివాలయం లో కుటుంబ సభ్యుల మధ్య జరిగిన వేడుక లో వీడ్కోలుతో స్వాములు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో విశ్వశాస్తా ధార్మిక సేవా సమితి కమిటీ సభ్యులు మణి వంశీ, రామకృష్ణ రెడ్డి, నారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాములు ఇతర స్వాములు పాల్గొన్నారు.




# వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజా

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

సి. హెచ్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మనోహరశర్మ పాలెం గురుస్వామి వారి పర్యవేక్షణలో అయ్యప్ప స్వామి మహాపడి పూజా కార్యక్రమం ను ఓంకార్ భజన బృందం చే స్వామీ వారి భక్తి పాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంను ఆర్.టి.వో ఆఫీసు ఎదురుగా ఉన్నా రాజా రాజేశ్వరి కాలనీ హైటెన్షన్ రోడ్ లోనీ టాటా మోటార్స్ వద్ద ప్రత్యేకంగా వేసిన అలంకరణ పందిరిలో 18 మెట్ల పై స్వామి వారినీ పుష్పాలతో శోభాయనంగా అలంకరించి అంగరంగ వైభవంగా పడి పూజా కార్యక్రమం ను నిర్వహించారు. ఈ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమం కి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులను అందుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి కుమారుడు వీరబ్రహ్మానందరెడ్డి, కుటుంబ సభ్యులు సి. హెచ్ బి ఎన్ రెడ్డి, సి. హెచ్ బాల్ రెడ్డి స్వాముల తో పాటు బాలరాజు గురు స్వామి, మరియప్ప గురు స్వామి, మహేష్ యాదవ్ గురు స్వామి, మహేందర్ రెడ్డి గురు స్వామి, శ్రీకాంత్ గురు స్వామి, వేణు గురుస్వామి, ఓబుల్ రెడ్డి గురు స్వామి, భాస్కర్ రెడ్డి గురు స్వామి, బిజెపి కాంటెస్టేడ్ ఎమ్మెల్యే ఎం. రవి కుమార్ యాదవ్ మాజీ కార్పొరేటర్ రవీందర్ ముదిరాజ్ , సీనియర్ నాయకులు చాంద్ పాషా, శ్రీ రామ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎ బ్లాక్ ప్రెసిడెంట్ శివకుమార్, రిక రమేష్, తిరుపతి, కృష్ణ, ప్రసాద రావు, నరసింహారెడ్డి, కృష్ణ మూర్తి, వెంకటరమణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు రవీంద్రనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో నవీన్ యాదవ్ కు ఆత్మీయ సన్మాన సభ





## పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

ఇటీవల నిర్వహించిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించిన వల్లాల నవీన్ యాదవ్ కి అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్రం రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ యాదవులకు మంత్రి పదవుల్లో స్థానం కల్పించాలని ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కి మంత్రి పదవి కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులు బీసీలు నిలబడి అత్యధిక స్థానాలు గెలుచుకొని బీసీల రాజ్యాధికారం అంతిమ లక్ష్యంగా ముందుకు నడవాలని ముఖ్యంగా యువత రాజకీయాల్లోకి రావాలని తద్వారానే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ని ఆదర్శంగా తీసుకొని యాదవ నాయకులు యువకులు యాదవ సంఘాల నాయకులు ఐక్యమై అత్యధిక సంఖ్యలో యాదవులను గెలిపించుకొని బీసీల రాజాధికారం చేజిక్కించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో కాలానుగుణంగా కనుమరుగైపోతున్న యాదవ హక్కులను యాదవ నాయకులు బిడ్డలు పోరాడి యాదవ హక్కులను సాధించుకోవాలని అది మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ మెంబర్ మందాడి అనిల్ కుమార్ యాదవ్, చిన్న శ్రీశైలం యాదవ్, రాజయ్య యాదవ్, శేర్లింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మేకల రాములు యాదవ్, ఎంబి కృష్ణ యాదవ్, జాతీయజాతీయ ఆర్ లక్ష్మణ్ యాదవ్, ఈశ్వరమ్మ, జగ్గు యాదవ్, యశ్వంత్ యాదవ్, భూమన్న యాదవ్, మహేందర్ యాదవ్, రాష్ట్ర బీసీ నాయకులు వినోద్ యాదవ్ అందెల కుమార్ యాదవ్, వికారాబాద్ జిల్లా బిసి అధ్యక్షులు శంకర్ యాదవ్, వికారాబాద్ జిల్లా బిసి అధ్యక్షులుయాదగిరి యాదవ్, శివకుమార్ యాదవ్, పాములేటి సుబ్బయ్య యాదవ్, మధు యాదవ్, వెంకట్ యాదవ్, కృష్ణ యాదవ్, శేరిలింగంపల్లి యాదవ సంఘం అధ్యక్షులు కిట్టు యాదవ్, సిద్దిక్ నగర్ యాదవ్ సంఘం అధ్యక్షులు అప్పల వినోద్ యాదవ్, మల్లెల ఐలేష్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యాదవ సంఘం అధ్యక్షులు కార్యదర్శులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పలు అభివృద్ధి పనులను ప్రారంభమించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి**
**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ లో 4 వ వార్డ్ మరియు 23 వ వార్డ్ లో రోడ్స్ డ్రైనేజీ, పాడువట మరియు పార్కులు పూర్తిగా పాడువటంతో నిరుపయోగం ఉండడంతో తీవ్ర ఇబ్బంది గురువాతున్న కాలనీ వాసులు గత నెల నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నిసంప్రదించగా వారి సమ్యసపై స్పందించి సదరు కమీషనర్ గారితో పలు అభివృధి పాలీనులకు కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా నిధులు మంజూరు చేయించారు మదర్ థెరిసా పార్క్ లో చిల్డ్రన్'స్ ఎక్విప్మెంట్స్,సాయి కీర్తి లేఔట్ పార్క్ ఓపెనింగ్,సాయి కీర్తి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులనుకు 14 లక్షల రూపాయలుతో పనులు ప్రారంభించారు. సాయి లక్ష్మి రోడ్ ఓపెనింగ్ పనులను 20 లక్షల రూపాయలుతో,ప్రశాంత్ గోల్డెన్ హిల్స్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు రోడ్ 55 లక్షల రూపాయలుతో ప్రశాంత్ గోల్డెన్ హిల్స్ పార్క్ లను ప్రారంభోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభమించారు. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి మహిళ అధ్యక్షురాలు శ్రీమతి కడియాల ఇందిరా



గారు ఆలేటి శ్రీనివాస్, ,23 వ డివిజన్ అధ్యక్షులు పోచంపల్లి రమేష్ బాబు, సిద్దనాల సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ నాగరాజు,వీరబాబు, వాసు, శివ యాదవ్, మధు, నారాయణ రెడ్డి,సురేంద్ర యాదవ్ తులసి దాస్ , ప్రశాంత్ రెడ్డి, మురళి కృష్ణ, అది రెడ్డి, కోటేశ్వర్ రావు, సుధాకర్, రవీందర్ రెడ్డి, రమణ, మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో డిసెంబర్ 7న 159 వ శతాధిక కవి సమ్మేళనం

నీలగిరి వార్త, సూర్యాపేట:-

అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా.కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరి భూషణం ఆధ్వర్యంలో,నిరంతర సాహితీ యాత్రలో భాగంగా డిసెంబర్ 7వ తేదీన ఆదివారం నాడు జయభాస్కర బ్రాకెట్ హాల్ ఖమ్మం రోడ్ లో జాతీయస్థాయిలో శతాధిక కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు పోతుగంటి వీరాచారి తెలియజేశారు. ఆదివారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ అత్యంత వైభవంగా శ్రీ శ్రీ కళా వేదిక 159 వ జాతీయ శతాధికా కమిటీ సమ్మేళనం జరగనుందని తెలంగాణ, ఒరిస్సా,కర్ణాటక ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల నుండి కవులు పాల్గొంటారని సూర్యాపేట జిల్లాలో ఉన్న కవులు కూడా పాల్గొనవలసిందిగా మనవి చేశారు. కవులందరిని సాహితీ వసంతోత్సవం పేరిట సత్కరించే సత్కరి ంచనున్నట్లు తెలియజేశారు. ఇది అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 159 వ శ్రీ శ్రీ కళావేదిక ఫెస్ట్ గా పేర్కొన్నారు. స్థానిక సూర్యాపేట జిల్లా సారధ్యంలో ఈ కార్య క్రమం జరుగుతుందని కవిత గానం సదస్సు,పుస్తకావిష్కరణ కార్యక్రమాలు జరు గుతాయన్నారు. తెలుగు భాష,సాహిత్యం, తెలుగు కళలు, తెలుగు సాంప్రదాయాల పరిరక్షణలో భాగంగా శ్రీ శ్రీ కళావేదిక నిరంతర సాహితీ కార్యక్రమాలలో భాగ ంగా ప్రతీ నెలా ఒక్కో జిల్లాలో ఈ కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు పోతుగంటి



వీరాచారి తెలియజేశారు. ఏ విధమైన ఫీజు లేకుండా పాల్గొన్న కవులకు కళాకారులు అందరినీ జ్ఞాపికా,శాలువా, పూలదండ ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించుతు న్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పోతుగంటి వీరాచారి కన్వీనర్ హమీద్ ఖాన్,ఉపాధ్యా క్షులు గుండెపురి ఉపేంద్ర చారి, దురుసోజు శ్రీనివాస చారి,మహిళా అధ్యక్షురాలు పూసోజు పద్మ కార్యదర్శి నల్లగొండ జ్వాల, వనం మంజు భార్గవి, శివరాత్రి వెంకన్న, హలీముద్దీన్ లింగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తూరుపల్లి గ్రామపంచాయతీలో బీసీలకు అన్యాయం

### ఒక్క వార్డు కూడా బీసీకి కేటాయించలేదు

### ఆవేదన వ్యక్తం చేసిన దువ్వ వెంకటేశ్వర్లు నేత

దేవరకొండ నీలగిరి వార్త



తూర్పుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ రిజర్వేషన్ జనరల్ అలాగే 10 వార్డుల గాను రిజర్వేషన్లు నాలుగు వార్డు లు ఎస్సీ .ఒక వార్డ్ ఎస్టి .ఐదు వార్డు జనరల్ గా కేటాయించబడినాయి. కానీ గ్రామంలో బీసీలకు అన్యాయం జరిగినది ఒక వార్డు కూడా బీసీ రిజర్వేషన్ రాలేదు. రాలేదని మాజీ వార్డు సభ్యుడు దువ్వ వెంకటేష్ నేత తెలిపారు . జనాభా ప్రాతిపదికన బీసీల జనాభా ఓటు బ్యాంకు 730 ఎస్సీల ఓటు బ్యాంకు 600 ఓసీల ఓటు బ్యాంకు 200 ఎస్టీల ఒకటి బ్యాంకు 130 50% బిసి ఓటు బ్యాంకు ఉన్న బీసీలకు ఒక్క వార్డు కూడా కేటాయించని ప్రభుత్వం గతంలో ప్రతిసారి బీసీలకు ఇచ్చిన ఈసారి బీసీ రిజర్వేషన్ కేటాయించకపోవడం బాధాకరం ఈ రిజర్వేషన్లు ఎలక్షన్ కమిషన్ తప్పుల తడక గా ప్రకటించారు .కావున బీసీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .

# ఎన్నికల నామినేషన్ కు పటిష్ట బందోబస్తు

### రేపాల నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ కే నరసింహ ఐ.పి.ఎస్.

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 30

మునగాల:మండల పరిధిలోనిరేపాల గ్రామంలో నామినేషన్ ప్రక్రియను పరిశీలి ంచిన జిల్లా ఎస్పీ కెనరసింహ ఐ.పీ. ఎస్.రెండో విడతలు జరగనున్న సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఆదివారం నుండి నామినేషన్లు వేస్తున్న మునగాల మండల పరిధి రేపాల గ్రామంలో నామినేషన్ కేంద్రాలను జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ పరిశీలించారు.ఎన్నికలకు ఐదు అంచల పోలీసు భద్రత ఉండాలని సంబంధిత అధికారులు ఈ సందర్భంగా ఆదేశిం చారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధి ఆంక్షలు అమలు చేయాలని అనుమతులు ఉన్న వ్యక్తులను మాత్రమే లోపలికి పంపించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద పౌరులు గుంపుల చేరకుండా నిషేధ ఆజ్ఞలు ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని గ్రామాలలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గెలుపు ఓటములు సహజమని అందరూ ఒకే గ్రామం వారు కాబట్టి గొడవలు పెట్టుకోవద్దు అని అన్నారు. సత్ప్రవర్తన కోసం గతంలో నేరాలకు పాల్పడిన వారిని సమస్యలు సృష్టించే వారిని ముందస్తుగా బైండోవర్ చేస్తున్నామని అన్నారు, బైండవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే 2 లక్షల నుండి 5 లక్షల వరకు పూచ్చికత్తు నగదు చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్పీ వెంట కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.రామకృష్ణారెడ్డి, మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.



# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో డిస్కాన్

దేవరకొండ నీలగిరి వార్త

నల్గొండ జిల్లా మిర్యాలగూడలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 104 డిస్కాన్ ఎస్పీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రపంచ దేశాలలో 25 దేశాలలో వాసవి క్లబ్ విస్తరించి ఉందని మనదేశంలో ప్రతి రాష్ట్రంలో 2000 నుండి 2500 క్లబ్బులు పనిచేస్తున్నాయని ఆయన కొనియాడారు.104 %ూ% గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ మన రాష్ట్రంలో అన్ని జిల్లాలలో వాసవి క్లబ్ విస్తరించి 2000 క్లబ్బులకు పైన వాసవి క్లబ్ సభ్యులు సేవా కార్యక్రమంలో ముందుండి నడిపిస్తున్నారని ఆమె వాసవి క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు దేవరకొండ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు పాల్గొని ప్రతి ఈవెంట్ ప్రోగ్రాం లు అన్ని పూర్తి చేసిన సందర్భంగా( స్థానిక బస్టాండ్ ఆవరణంలో మేఘ చలివేంద్రం 60 60 రోజులు నడిపిస్తున్నందుకుగాను ) ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ సభ్యులు లకుమారపు మల్లయ్య బెల్లిదే మాధవి గోవిందు కొండయ్య డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ అర్థం రమేష్ రీజన్ సెక్రెటరీ నీలా సంజీవ్ కుమార్ రీజన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆలంపల్లి పద్మ వాసవి క్లబ్ అధ్యక్షులు సముద్రాల సహదేవ్ వాసవి క్లబ్ కోశాధికారి ఇడుకుల పుల్లయ్య బెలీదే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# గోపాలపురం గ్రామ శాఖ అధ్యక్షుడిగా చికూరి అంజయ్య

### నియామక పత్రం అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చక్కెర వీరారెడ్డి.

నీలగిరి వార్త హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండల పరిధిలోని గోపాలపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సమావేశం మాజీ సర్పంచ్ శాసనాల నాగ సైదయ్య అధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈడ్పుగంటి సుబ్బారావు, రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్,పీ సీ సీ సభ్యుడు దొంగరి వెంకటేశ్వర్లు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, మాజీ ఎంపిపి గూడేపు శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షుడు చక్కర వీరారెడ్డి సమక్షంలో గ్రామ శాఖ అధ్యక్షుడిగా సీనియర్ నాయకులు చీకూరి అంజయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అంతకు ముందు అధ్యక్షుడుగా పనిచేసిన వెలిశెట్టి బ్రహ్మం కొన్నాళ్ళుగా పార్టీ కట్టుబాటుకు విరుద్ధంగా,పార్టీకి వ్యతిరేకంగా కార్యకలాపాలకు పాల్ప డుతున్నందున ఆయనను తొలగించి నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా అంజయ్యను నియమిస్తూ మండల పార్టీ అధ్యక్షుడు చక్కర వీరారెడ్డి ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు.పార్టీలో ఉండి పార్టీకి ద్రోహం చేస్తే సహించేది లేదని, కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ సభ్యుడు షేక్. దస్తగిరి,మాజీ సర్పంచ్ చీకురి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యంగళ్ రెడ్డి రాంచంద్రారెడ్డి, ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య.,కాల్వ పెద్ద వెంకటేశ్వ



రావు,బూరుగడ్డ పి ఎ సి ఎస్ డైరెక్టర్ షేక్ బందేల్లి,మాసంపల్లి సైదులు, చీకురి మల్లిఖార్జున్,వేలిశెట్టి ఆంజనేయులు,శ్రీ అభయ ఆంజనేయ దేవాలయ మాజీ చైర్మన్ చీకురి రామయ్య,యర్రబోలు అనిల్,చీకురి గోవింద రావు,వేలిశెట్టి నాగేశ్వరరావు, నందిగామ సుందరయ్య, రెమిడాల నర్సింహారావు,నిడిగోండ భూషయ్య, పస్తం హుస్సేన్,షేక్.నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# మునగాల ఎన్నికల క్లస్టర్‌ను పరిశీలించిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 30

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదివారం మునగాల క్లస్టర్‌ను సందర్శించి, గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా నవంబర్ 30 నుండి డిసెంబర్ 2 వరకు గ్రామపంచాయతీ స్థానిక సంస్థల రెండో విడత ఎన్నికలు నిర్వహిస్తున్నట్లుతెలిపారు.జిల్లాలో మొత్తం 49 ఎన్నికల క్లస్టర్లు ఏర్పాటు చేసినట్లు, వీటి ద్వారా అభ్యర్థుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాలో 181 గ్రామపంచాయతీలు, 1,628 వార్డులు ఉన్నాయని ఆయన వెల్లడించారు.అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరణ పూర్తిగా రిటర్నింగ్ ఆఫీసర్లు మరియు సంబంధిత ఎన్నికల అధికారుల ద్వారా జరుగుతుందని, నామినేషన్ ప్రక్రియ మొత్తం ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలు, ప్రోటోకాల్‌కు అనుగుణంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఎన్నికలను ఫ్రీ, ఫేర్ %ఉ% ట్రాన్స్‌పరెంట్ విధానంలో నిర్వహించడమే లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.కలెక్టర్‌తో పాటు కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, మునగాల ఎంపీడీవో రమేష్ దీన్‌దయాల్, క్లస్టర్ రిటర్నింగ్ అధికారి శోభ బాయి,ఎంపీఓ నరేష్,ఎంఈఓ వెంకటేశ్వర్లు, మరియు స్థానిక గ్రామపంచాయతీకార్యదర్శి టి.చంద్రశేఖర్ తదితర అధికారులు పాల్గొన్నారు.




# శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం

### -దేవాలయ కమిటీ చైర్మన్ అనంతుల గణేష్ రామలింగయ్య

నీలగిరి వార్త, సూర్యాపేట:-

విద్యానగర్ రామలింగేశ్వర స్వామి దేవాలయంపై సోషల్ మీడియాలో వచ్చిన వార్తలలో వాస్తవం లేదని, కొందరు కావాలనే వీడియోలు తీసి ఆలయ ప్రతిష్ట దెబ్బ తినే విధంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆలయ కమిటీ చైర్మన్ అనంతుల గణేష్ రామలింగయ్య అన్నారు.ఆదివారం రాత్రి దేవాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయంలో నిత్యం అర్చనలు, అభిషేకాలు, హోమాలు జరుగుతున్నాయని తెలిపారు. కార్తీకమాసంలో జరిగిన పూజలలో పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, ఇతర స్వాములు, భక్తులు పాల్గొన్నారని అన్నారు. ఇటీవల సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం జరిగిన రోజున ఊరేగింపులో భక్తులు సంతోషంగా నృత్యాలు చేస్తూ ఆలయంలోకి రావడం జరిగిందని అన్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ శర్మ మాట్లాడుతూ తాను గత 11 సంవత్సరాలనుండి దేవాలయంలో పూజలు చేస్తున్నానని అన్నారు. రామలింగేశ్వర స్వామి దేవాలయం ఈ ప్రాంతంలో ఎంతగానో ప్రసిద్ధి చెందిందని, స్వాములు ఇక్కడికి వస్తున్నారని, తాము ఆలయ పవిత్రతను పెంచుతున్నామే తప్ప దెబ్బతినే కార్యక్రమాలు చేయడం లేదని అన్నారు. తమ ఆలయంలో జ్యోతిష్యం ఏ రోజు కూడా చెప్పలేదని అన్నారు. తమపై నిందలు వేయటం మానుకోవాలని, వాస్తవాలు తెలుసుకోవాలని, అసత్య ప్రచారం మానుకోవాలని అన్నారు. ఆలయంలో మహిళా భక్తులు నిత్యము సేవకు వస్తున్నారని, వారి



మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు అనంతుల సూర్యనారాయణ, అనంతుల సందీప్ కుమార్ , అనంతల దుర్గాప్రసాద్, కమిటి సభ్యులు వాసా కృష్ణ, తెడ్ల ప్రభాకర్ రావు,భరత్, వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.

# వేములపల్లి ఎన్ఎస్పి క్యాంపులో ఎలక్షన్స్ బహిష్కరించిన యువత

### గత 15 సంవత్సరాల నుండి సర్వీస్ రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు, ఎన్ని ప్రభుత్వాలు మారిన మా బతుకులు మారట్లే అని ఆవేదన

**మిర్యాలగూడ/ నవంబర్ 13/ నీలగిరి వార్త**

నల్గొండ జిల్లా వేములపల్లి లో నార్కెట్పల్లి అద్దంకి హైవే రహదారి ఊరికి మధ్యలో వెళుతుంది సర్వీస్ రోడ్డు లేక గ్రామ పరిధిలోని ఎన్ఎస్పి క్యాంపు, తిమ్మారెడ్డి గూడెం వెళ్లే గ్రామ ప్రజలకు రాంగ్ రూట్లోనే వెళ్ళవలసి వస్తుంది. ఈ క్రమంలో ఎందరో యువకులు మహిళలు, వృద్ధులు దాదాపుగా(60) వరకు ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబాలు పెద్దదిక్కుని కోల్పోయినారు. కావున ప్రస్తుతరణంలో వస్తున్న గ్రామపంచాయతీ ఎలక్షన్స్ ని బహిష్కరిస్తున్నట్లు యువకులు తెలిపారు.



# బడ్జెట్ లో కల్లుగీత కార్మికుల సంక్షేమానికి 5 వేలకోట్లు కేటాయించాలి

### ముగిసిన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభలు నూతన కమిటీ ఎన్నిక - పలు తీర్మానాలు ఆమోదించిన ప్రతినిధులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

కల్లుగీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో 5000 కోట్ల రూపాయలు కేటాయించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం.వి రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంతటి విజయ్ ఫంక్షన్ హాల్( వర్ధిల్లి బుచ్చి రాములు నగర్ )లో గత మూడు రోజులుగా జరుగుతున్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహా సభలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 20న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామన్నారు. డిసెంబర్ 23న హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద వేలాదిమంది కల్లుగీత కార్మికులతో మహా ధర్నా చేపడతామన్నారు. ప్రభుత్వం దిగి రాకుంటే అసెంబ్లీని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. వృత్తిని ఆధునికరించి, నీరా తాటి, ఈత ఉత్పత్తులను ప్రోత్సహించి యువతి, యువకులకు ఉపాధి కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని విమర్శించారు. అభివృద్ధి పేరుతో తాటి, ఈత చెట్లను నరికి వేయడం మూలంగా గీత వృత్తి రోజురోజుకు అంతరిస్తుందన్నారు. కేంద్రంలో బిజెపి సర్కారు మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గీతా కార్మికుల సంక్షేమం కోసం ఏ ఒక్క పథకం ప్రవేశపెట్టలేదన్నారు. దేశీయ వస్తువులను వాడండి అని ప్రధాని మోడీ చెబుతూ ప్రకృతి పానీయం నీరా, కల్లును ఎందుకు ప్రోత్సహించడం లేదని ప్రశ్నించారు. సాఫ్ట్ డ్రింకులను ఉత్పత్తి చేసే బడా కార్పొరేట్ కంపెనీలు కోట్లాది రూపాయలు ప్రజల నుండి దండుకుంటున్నాయని విమర్శించారు. వీరికి కల్లుగీత వృత్తికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలు రూపొందించాలన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం 60,70 కోట్లు మాత్రమే కేటాయించి,25, 30 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణ కు ఇటీవల కాటమయ్య రక్షణ కవచం పంపిణీ చేపట్టి సంవత్సరం దాటినప్పటికీ




రాష్ట్రవ్యాప్తంగా కేవలం 20,000 మందికి మాత్రమే కాటమయ్య రక్షణ కవచం ఇచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో కల్లుగీత కార్మికులకు పెన్షన్ 4 వేలకు, ఎక్స్గ్రేషియా 10 లక్షల పెంచుతామని ఇచ్చిన హామీలు నీటి మూటలు గాని మిగిలిపోయాయని ఆరోపించారు. కల్లు గీత వృత్తిలో ప్రమాదాలు విపరీతంగా జరుగుతున్నందున సభ్యుల ందరికీ గీతన్న బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్గూరి గోవింద్, రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి, సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, నాయకులు ఉయ్యాల నగేష్, గుణగంటి కృష్ణ, నోముల వెంకన్న, వల్లపు దాసు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.కల్లుగీత కార్మిక సంఘం నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక.... కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభల ముగింపు సందర్భంగా 19 మందితో రాష్ట్ర ఆఫీస్ బేరర్స్, 105 మందితో రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎం.వి రమణ, ప్రధాన కార్యదర్శిగా బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ఎల్గూరి గోవింద్, బోలగాని జయరాములు, గౌని వెంకన్న, బాలే వెంకట మల్లయ్య, ఉషగాని వెంకట నరసయ్య, గౌని సాంబయ్య, రాష్ట్ర కార్యదర్శులుగా ఎస్ రమేష్ గౌడ్, బండ కింది అరుణ్ గౌడ్, బూడిద గోపి, చౌగాని సీతారాములు, ఎస్ వెంకట్ గౌడ్, బుర్ర శ్రీనివాస్, యమ గాని వెంకన్న, సహాయ కార్యదర్శిలుగా మడ్డి అంజిబాబు, కొండం కరుణాకర్, రాగిరి కృష్ణయ్య( మరొకటి కోఆప్షన్ పెట్టారు ) లను ఎన్నుకు న్నారు.

# గణపవరం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా సిపిఎం మద్దతుతో అమరబోయిన మట్టయ్య నామినేషన్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 30**

మునగాల: మండల పరిధిలోని,గణపవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సిపిఎం మద్దతుతో ఆదివారం నాడు అమరబోయిన మట్టయ్య ఆదివారం నాడు కాంగ్రెస్ సిపిఎం శ్రేణులతో నామినేషన్ వేశారు, ఈసందర్భంగా సర్పంచ్ అభ్యర్థి అమరబోయిన మట్టయ్య మాట్లాడుతూ,యువకునిగా గ్రామ అభివృద్ధికి తోడ్పడునందిస్తానని ప్రజలు ఆదరించి ఓట్లు వేయాలని కోరారు,కొక్కిరేణి సొసైటీ చైర్మన్ చందా చంద్రయ్య మాట్లాడుతూ, సిపిఎం మద్దతు తో పోటీ చేస్తున్న అమరబోయిన మట్టయ్య ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అలాగే సిపిఎం పార్టీ పూర్తి మద్దతిస్తున్నామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖఅధ్యక్షులు సురేపల్లి రమేష్,ఉపాధ్యక్షులు సారెడ్డి నారాయణరెడ్డి,అంబటి లింగారెడ్డి, సిపిఎం నాయకులు చందా నరసింహారావు,పచ్చిపాల శ్రీను, మట్టారెడ్డి, సిపిఎం గ్రామకార్యదర్శి వి అంజయ్య బీ.సీ. సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు చెవిరాల సీతారామయ్య, షేక్ అలీం, షేక్ నజీర్,సురేపల్లి వెంకటయ్య, మేడం కృష్ణ, పచ్చిపాల నాగరాజు, బాలకృష్ణ,నారాయణ, సుందరయ్య,తదితరులు పాల్గొన్నారు.



# కర్ల రాజేష్ మృతికి కారుకులైన వారిపై చట్టరిత్య చర్య తీసుకోవాలి

### కోదాడ -డీఎస్పీ కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన కర్ల రాజేష్ తల్లి లలితమ్మ ఎమ్మార్పీఎస్ తెలంగాణరాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ తెలంగాణరాష్ట్ర కమిటీ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 30**

మునగాల:పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ, ఆదేశానుసారం కర్ల రాజేష్ మృతికి కారకులైన చిలుకూరు ఎస్సై మరియు కోదాడ రూరల్ సీఐ గారిపై చర్యలు తీసుకోవాలని కోదాడ డి.ఎస్.పి. శ్రీనివాస్ రెడ్డి, కి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసిన కర్ల లలితమ్మ ( రాజేష్ తల్లి) చిలుకూరు ఎస్సై మరియు కోదాడ రూరల్ సిఐ గార్ల మీద కర్ల రాజేష్ తల్లి లలితమ్మ కేసు పెట్టింది. ఈ మేరకు కోదాడ రూరల్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,ని ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసింది.కర్ల రాజేష్ మృతికి కారకులు చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి, మరియు కోదాడ రూరల్ సిఐ ప్రతాపలింగం, అని తెలియజేసింది. ఏ ఫిర్యాదు లేకుండానే నాలుగు రోజులపాటు రాజేష్ ను అదుపులో తీసుకొని చట్ట విరుద్ధంగా నాలుగు రోజులపాటు పోలీస్ స్టేషన్ లో నిర్బంధించి తీవ్రంగా కొట్టి చిత్రహింసలకు గురిచేయడం జరిగింది. కనీసం కుటుంబ సభ్యులైన మమ్మల్ని కూడా చూడనీయకుండా తీవ్రంగా హింసించారు. పోలీస్ స్టేషన్లో తీవ్రంగా చిత్రహింసలు గురి చేయడం వలన రాజేష్ చనిపోయాడని అతని తల్లి లలితమ్మ డిఎస్పి, కి విన్నవించింది.కోర్టులో హాజరు పరిచే సమయంలో మేము వెళ్తే కనీసం నడవలేని స్థితిలో కూర్చోలేని స్థితిలో ఉన్నాడని తెలిపారు.ఇంత ఘోరంగా రాజేష్ ను హింసించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరింది.ఈవిషయమై పై అధికారులతో మాట్లాడి చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేస్తామని డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలోడాక్టర్ గోవిందు నరేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, డాక్టర్ సోమశేఖర్ మాదిగ, ఎం.ఎస్.ఎఫ్. జాతీయఅధ్యక్షులు , డాక్టర్ కొమ్ము శేఖర్ మాదిగ,ఎం.ఎస్.ఎఫ్. తెలంగాణరాష్ట్ర అధికారప్రతినిధి,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, ఎంఎస్పి జిల్లాఅధికారప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎమ్మెస్ పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు,



యలమర్తి రాము వడ్డేపల్లి కోటేష్, యతాకుల రాజయ్య, బొజ్జ సైదులు, ఎర్ర వీరస్వామి,చింత వినయ్, ఏపూరి సత్యరాజు, బచ్చలకూరి వెంకన్న, చింతిరాల బాలచంద్రుడు, సూరవరపు వంశీ, పగిడిపల్లి ప్రేమ్ కుమార్, కర్ల శివ, కర్ల రాజా, వేల్పుల శ్రావణ్, పాముల శ్రావణ్, మల్లెపంగు సూరి, ములుగూరి సైదులు, పందింటి నవీన్, దున్న వంశీ, వంశీ, ఏసు, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# మునగాల మండల కేంద్రంలో ఆరు నామినేషన్ కేంద్రాలనుండి వచ్చిన సర్పంచ్, వార్డ్ మెంబర్స్ నామినేషన్ వివరాలను, వివరిస్తున్న ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 30**



మునగాల:మండలపరిధిలోని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని ఆరు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆదివారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయిందని, ఆరు కేంద్రాల నుండి, సర్పంచి అభ్యర్థి నామినేషన్లకు, 10, వార్డ్ సభ్యుల నామినేషన్లు, 12 వచ్చాయని, గ్రామాల వారిగా, ఆకుపాముల నిల్, బరాఖాత్ గూడెం, నిల్, గణపవరం సర్పంచ్ 5, వార్డ్ మెంబర్స్ 6, రేపాల సర్పంచ్ 03, వార్డ్ నిల్, నేలమరి సర్పంచ్ 01, వార్డు నిల్, ఆరు క్లస్టర్ వైస్ గా సర్పంచి నామినేషన్లు 10,వార్డు సభ్యుల నామినేషన్లు,12, వచ్చాయని ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్ తెలిపారు,

# కొమురవెల్లి లో గళం విప్పిన రాష్ట్ర అధ్యక్షులు కుండె వెంకటేష్ కురుమ

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి ,నవంబర్ 30:**

కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ కురుమలకే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఆలయ ఈవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండె వెంకటేష్ కుర్మా మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ పదవిని కురుమలకే ఇస్తామని చెప్పి, మాట తప్పి అగ్రకులాలకు ఇవ్వటం ఏమిటని ఆయన ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఇప్పటికైనా ఇచ్చిన మాట కట్టుబడి కురుమలకు చైర్మన్ పదవి ఇవ్వాలని లేనిచో రానున్న రోజుల్లో ఉద్యమాలను ఉదృతం చేస్తామని సందర్భంగా హెచ్చరించారు.కార్యక్రమం లో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గొరిగే నర్సింహా ,మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఒగ్గు రాజు,రాష్ట్ర ఉపాధ్యక్షులు మీస సత్యనారాయణ, ప్రచార కార్యదర్శి బండ శ్రీకాంత్,, రాష్ట్ర కార్యదర్శి ఏంటే శ్రీనివాస్రష్ట్ర కార్యదర్శి దెంది బిక్షం,,రాష్ట్ర కార్యదర్శి రావుల ఐలయ్య ,మాజీ ఎంపీటీసీ జయరాములు, యాదాద్రి భువనగిరి ప్రధాన కార్యదర్శి కేమిడి ఉపేందర్, దేవురుప్పల్ మండల్ అధ్యక్షులు మోటికే ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.







# స్థానిక సంస్థల ఎన్నిలల్లో ఓటు వినియోగం మన హక్కు-అదే మన దిక్కు

### డాక్టర్ దువ్వ నవీన్, ఆప్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి

**నల్గొండ/ నవంబర్ 30/ నీలగిరి వార్త**



నారాయణపురం : మోంత తుఫాన్లా అకాలంలో దూసుకువచ్చిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి డబ్బు,మద్యంలాంటి ప్రలోబోలకి లొంగకుండ ఓటర్లు తమ ఓటును సామాజిక బాధ్యతతో వినియోగించుకోవాలని ఆప్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ దువ్వ నవీన్ పత్రికా సమావేశంలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఓటర్లు సామాజిక బాధ్యత చాటున్నపున్నాడే ఓటర్లు ప్రశ్నించే హక్కు కోల్పోరని ఆయన ప్రజలను కోరారు.

# సర్పంచ్ పదవి వేలం-73 లక్షలతో అభివృద్ధి చేస్తా - మహమ్మద్ సమీనా ఖాసిం

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, నవంబర్ 30:**



స్థానిక సంస్థలైన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ల పరిశీలన ముగియడంతో నల్గొండ జిల్లా చండూరు మండలం లోని బంగారిగడ్డ గ్రామ పంచాయతీకి 11 మంది అభ్యర్థులు 16 సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. గ్రామస్థులందరూ గ్రామాభివృద్ధే ధ్యేయంగా భావించి ఏకగ్రీవం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం గ్రామంలో వారంతా కూర్చొని చర్చించగా.. గ్రామంలోని కనకదుర్గ అమ్మవారి ఆలయం, గ్రామ అభివృద్ధి కోసం తాము సిద్ధంగా ఉన్నామని నామినేషన్ దాఖలు చేసిన ముగ్గురు అభ్యర్థులు తెలిపారు. దీనికి గ్రామస్థులందవేలం నిర్వహించారు. ఈ వేలంలో మహమ్మద్ సమీ ఖాసీం అనే అభ్యర్థి రూ.73 లక్షలతో గ్రామ అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చి సర్పంచ్ పదవిని కైవసం చేసుకున్నారు. దీనికి అభ్యర్థులందరూ అంగీకారం తెలుపుతూ దాఖలు చేసిన నామినేషన్లను ఉపసంహరించుకుంటామంటూ ఒప్పంద పత్రంపై సంతకాలు చేశారు. దీంతో ఆ గ్రామపంచాయతీ స్థానం ఏకగ్రీవమైంది. కాగా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

# తప్పుడు డిక్లరేషన్ ఇచ్చిన అభ్యర్థి నామినేషన్ తిరస్కరించాలి

### :మాజీ జెడ్పిటిసి కర్ణాటి వెంకటేశం

**గట్టుప్పల్, నీలగిరి వార్త ప్రతినిధి, నవంబర్ 30:**




తప్పుడు డిక్లరేషన్ ఇచ్చిన గట్టుప్పల్ సర్పంచి అభ్యర్థి గా నామినేషన్ వేసిన నామని జగన్నాథం అభ్యర్థిత్వాన్ని తిరస్కరించాలని ఆదివారం చండూరు మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం డిమాండ్ చేశారు. డిక్లరేషన్ ఫామ్ లో పూర్తి వివరాలతో రాయకుండా నామినేషన్ వేసినందున తీరస్కరించాలని అధికారులను కోరారు. అదేవిధంగా తనకు కుటుంబ సభ్యులకు ఉన్న ఆస్తి ,వ్యవసాయ భూముల వివరాలను పొందుపరచలేదని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి, ఎంపీడీవోకు వివరించి ఫిర్యాదు చేసిన మా పరిధిలో లేనిదని పట్టించుకోలేదని అన్నారు. వెంటనే సంబంధిత ఉన్నత అధికారులు సదరు వ్యక్తి నామినేషన్ రద్దు చేయాలని అధికారులను కోరారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి

**పరకాల ఎమ్మెల్యే వేమూరి ప్రకాశ్ రెడ్డి**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారు గవిచర్ల గ్రామానికి చెందిన 50 మంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరిక ఆదివారం హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం యందు సంగెం మండలం గవిచర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ వార్డ్ మెంబర్ పెంతల మోహన్ బిఆర్ఎస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కొండోజు జగదీశ్ పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.అనంతరం వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకి గుర్తింపు లభిస్తుందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వైపే ప్రజలు చూస్తున్నారని గ్రహించి, బి.ఆర్.ఎస్ బిజెపి పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.అలాగే,



కొత్తగా చేరిన కార్యకర్తలకు స్వాగతం పలుకుతూ పాత, కొత్త లేకుండా అందరూ కలిసి కట్టుగా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలకు చేరిన వారిలో పెంతల శ్రీనివాస్, సుధాకర్, కర్ణాకర్, సతీష్, మహేష్, బుచ్చిరెడ్డి, సాంబరాజు దాదాపు 50 మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో విజయం సాధించాలి

**తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, హన్మకొండ జిల్లా లైబ్రరీ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఖిలా వరంగల్ మండలంలోని మున్నూరు కాపు సంఘం ఫంక్షన్ హాల్ లో వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలికల కబడ్డీ జట్టు శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, హన్మకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ హన్మకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్. శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్ లో వరంగల్ జిల్లా బాలికల జట్టు సమిష్టి కృషితో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఇన్ని వసతులు కల్పించిన మున్నూరు కాపు సంఘాన్ని హృదయ పూర్వకంగా అభినందించారు. విశిష్ట అతిథులుగా విచ్చేసిన మున్నూరు కాపు పరపతి సంఘం ఎం.కె అధ్యక్షులు తోట రమేష్ , కార్యదర్శి లక్కాకుల శ్యామ్ , వైస్ ప్రెసిడెంట్ బొల్లం ప్రతాప్, కోశాధికారి బండి మోహన్ లు క్రీడాకారులకు మ్యాట్ షూస్ , షార్ట్స్ అందించి, వారు మాట్లాడుతూ భవిష్యత్తులో సబ్ జూనియర్, జూనియర్, కబడ్డీ జట్లకు మున్నూరు కాపు సంఘ భవనంలో భోజన వసతి తో పాటు అన్ని వసతులు కల్పిస్తుందని వారు అన్నారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు రామ్ రెడ్డి రామ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ మహమ్మద్ అబ్దుల్లా ఖాన్ మాట్లాడుతూ డిసెంబర్ నెల 2,3,4



తేదీలలో 51వ జూనియర్ తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలు నల్గొండ జిల్లాలోని హలియాలో జరిగే టోర్నమెంట్లో బాలబాలికల జట్లు పాల్గొంటాయని వారులి తెలిపారు.వరంగల్ జిల్లా అధ్యక్షులు రామ్ రెడ్డి రామ్ రెడ్డి క్రీడా దుస్తులను, భోజన వసతి అందించారు. బాలికల కబడ్డీ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి గౌరవ అతిథులుగా విచ్చేసిన హనుమకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఆకుల సారంగపాణి, అడ్వైజర్ బిన్నీ లక్ష్మణ్, వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గోగు నారాయణ జాయింట్ సెక్రెటరీ కక్కెర్ల మల్లికార్జున్, వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కబడ్డీ క్యాంపు ఇన్చార్జి మీర్జా ఇనాయతుల్లా బేగ్ అత్తర్, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు శ్రీకాంత్,, శ్రవణ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# డాక్టర్ కూరపాటి సేవలు ప్రశంసనీయం

**తలసీమియ బాధితుల ప్రాణదాత - ఘనంగా వైద్యరత్న జన్మదినోత్సవం**

ఖమ్మం, నీలగిరి వార్త నవంబర్ 30:

నవజాత శిశువులు, అనారోగ్య చిన్నారులు, రక్తహీనతతో బాధపడుతున్న తలసేమియా వ్యాధిగ్రస్తుల ప్రాణాలకు నిజమైన జీవనదాతగా నిలుస్తున్న వైద్య రత్న అవార్డు గ్రహీత డాక్టర్ కూరపాటి ప్రదీప్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షల వెల్లువ ఎగిసిపడింది. ఆయన్ను సన్మానిస్తూ "హ్యాపీ బర్త్ డే టు డాక్టర్ కూరపాటి" అంటూ సోషల్ మీడియా, వైద్య వర్గాలు, ప్రజా వర్గాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని మహబూబాబాద్, సూర్యాపేట, నల్గొండ జిల్లాలు, అలాగే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుండి కూడాను అభిమానులు, వైద్యం పొందిన చిన్నారుల కుటుంబ సభ్యులు, రాజకీయ విశ్లేషకులు, జర్నలిస్టులు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల అధికారులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు పెడియాట్రిక్ నిపుణులు జన్మదిన శుభాకాంక్షలను పంపిస్తూ డాక్టర్ సేవలను కొనియాడారు. శ్రద్ధతో, సహానుభూతితో, సమయానికి వైద్య చికిత్స అందిస్తూ మేల్కొన్న ప్రతిసారి చిన్నారుల జీవాలలో కొత్త వెలుగు నింపుతున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా జానీ పాషా, టి.ఎస్. చక్రవర్తి మాట్లాడుతూ, తలసీమియా బాధితుల కోసం బ్లడ్ బ్యాంక్ సేవల ద్వారా ప్రాణాలను కాపాడుతూ, మరోవైపు చిన్నారి ఆరోగ్యానికి జీవన శక్తిగా నిలుస్తున్న డాక్టర్ కూరపాటి ప్రదీప్ నిజమైన హెల్త్ హీరో. వైద్య రత్న అవార్డు ఆయనకు లభించడం తెలంగాణ ప్రజలకు గర్వకారణం. సెలవు రోజులలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తూ దేశ వ్యాప్తంగా పెడియాట్రిక్ వైద్యులకు ప్రేరణగా నిలవాలనే మా ఆకాంక్ష అని అన్నారు. 29 రాష్ట్రాల అభిమానులు, "మీ సామాజిక సేవలలో మేమంతా మీతోనే!" అంటూ డాక్టర్ కూరపాటి సేవలకు మద్దతు తెలుపుతున్నారు. ఈరోజు డాక్టర్ కూరపాటి వైద్యశాలలో ప్రత్యేకంగా



పుష్పగుచ్ఛం అందజేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరింత మంది చిన్నారులకు జీవదాతగా నిలవాలని అందరూ ఆకాంక్షించారు.

# సంఘంపై ఆరోపణలను ఖండిస్తున్నాం

**టిఆర్ఎన్ఎంయు ప్రాంతీయ కార్యదర్శి రామకృష్ణారావు**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 30 :

తమ యూనియన్ పై తప్పుడు ఆరోపణలను ఖండిస్తున్నామని తెలంగాణ నేషనల్ మజూర్ యూనియన్ రీజినల్ సెక్రెటరీ ఎల్. రామకృష్ణారావు పేర్కొన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 22వ తేదీన కార్యాలయం ముందర యూనియన్ కు సంబంధంలేని వ్యక్తులు ధర్నా నిర్వహించి ఆధారాలు లేని ఆరోపణలు చేసిన విషయాన్ని ఖండిస్తున్నామని అన్నారు. దీనిలో భాగంగా ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజురు పేరు మీద ధర్నా చేస్తూ వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. యూనియన్ సంబంధం లేని వారు, ఏనాడూ జెండా మోయని వారు ధర్నాలో మాట్లాడటం విచిత్రంగా ఉందన్నారు. దీనిలో భాగంగా పాండురంగారావు, చక్రధర్, బి వి రావు, భద్రం మాట్లాడిన మాటలు వందకి వంద శాతం అవాస్తవాలన్నారు. ఈ నలుగురు వ్యక్తులు మా యూనియన్ పై ఆరోపణ చేయడం తగదు అన్నారు. న్యాయ వ్యవస్థలోని అంశాన్ని మాట్లాడటం అనేది న్యాయ పరిధిని దాటినట్లు ఉంటుందన్నారు. యూనియన్ కి సంబంధంలేని వ్యక్తులు మాట్లాడటం తగదు అన్నారు. తెలంగాణ యూనియన్ వారి విషయానికి సంబంధించి ఆంధ్ర యూనియన్ పేరుతో




మాట్లాడటమనేది సహించే విషయం కాదన్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవడంతో పాటుగా ఫిర్యాదు, పరువు నష్టం దావా కూడా వేయడం జరుగుతుందన్నారు. మాకు జెండాపై మమకారం ఉందని, ఎన్నో సంవత్సరాలుగా సంఘానికి సేవలు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం ప్రెస్ మీట్ కార్యక్రమంలో రీజినల్ ప్రెసిడెంట్ ఆర్ టి రావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కే వినాయక రావు, రమేష్, రవీందర్ పాల్గొన్నారు.

# డిసెంబర్ 3 న విద్యా వికాస్ ఉపకార వేతనాలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



భారత్ వికాస్ పరిషత్ బి వి పి ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 3న సింగిల్ పేరెంట్ పిల్లలకు ఉపకారవేతనాలు అందజేస్తున్నట్లు ఆ శాఖ అధ్యక్షులు డా. సుధీర్ కుమార్ అన్నారు.ఆదివారం హంటర్ రోడ్, నంది హిల్స్ కాలనీలోని బి వి పి కార్యాలయం లో బి వి పి జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, భారత్ వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్ట్, హైదరాబాద్ వారి సౌజన్యంతో, విద్యా వికాస్ స్కాలర్షిప్ 2025 పేరిట ఒక్కొకరికి రూ ఐదు వేల రూపాయలు చొప్పున 15 మంది (తండ్రి లేని ) విద్యార్థులకు నగదు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. బుధవారం రోజు హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్ లో జరిగే కార్యక్రమనికి విద్యార్థులు తమ పేరెంట్స్ తో హాజరు కావాల్సిందిగా కోరారు.తొలుత, బి వి పి కార్యదర్శి బి సత్యనారాయణ గత ఆరు నెలలుగా నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కార్యదర్శి బి వెంకట్ రెడ్డి, బి వి పి బాధ్యులు ఏం. సంతోష్ రెడ్డి, జైపాల్ రెడ్డి, బి.యన్.రెడ్డి, విసీ రామారావు, వివేకానంద ప్రసాద్, ఎం దామోదర్, రత్న మంజుల, స్నిగ్ధ, ప్రొఫెసర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ల రాజకీయ యుద్ధభేరి సభకు తరలి వెళ్లిన బీసీ శ్రేణులు

**బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగే బీసీల రాజకీయ యుద్ధభేరి సభకు బీసీ జేఏసీ బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నర్సంపేట, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గాల నుండి మూడు కార్లు, ఒక బస్సులో 60 మంది బీసీ నాయకులు, మహిళలు తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు కడారి సురేష్ యాదవ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్ దుగ్గొండి మండల నాయకులు కొలిపాక సుధాకర్, వర్ధన్నపేట నియోజకవర్గ నాయకులు మంచోజు సత్యనారాయణ, నర్సంపేట పట్టణ కార్యదర్శి శీరంశెట్టి రాజేందర్ పెరక, బీసీ సంఘం నాయకులు మద్దెల కొమురయ్య యాదవ్, చెన్నూరి స్వామి ముదిరాజ్, మరాటి కట్టయ్య, ఉప్పరి స్వామి ముదిరాజ్, అమ్మ రమేష్, నిమ్మనబోయిన ప్రభాకర్ ముదిరాజ్, అఖిల్, ఎంగళ సరోజన దూదిమట్ల కొమురుమల్లు, చుంచు స్వరూప,బయ్య స్వర్ణ, మాటేటి శైలజ, అంకాల సుజాత, నాగెల్లి సులోచన, శారద, స్పందన లతో పాటు బీసీ సంఘం నాయకులు తరలి వెళ్లారు.



# నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్. హసన్ పర్తి మండలం సీతంపేట, నాగారం క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాలలో.నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ రెండో విడత మండలాల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఆదివారం మొదలైంది. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని సీతంపేట, నాగారం క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సందర్శించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. క్లస్టర్ నామినేషన్ల స్వీకరణ కేంద్రమైన సీతంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏయే గ్రామాల పరిధిలో సర్పంచ్ వార్డు స్థానాలకు నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద ఓటర్ల జాబితాను ప్రదర్శించాలని, హెల్ప్ డెస్క్ ద్వారా అభ్యర్థులకు నామినేషన్లకు సంబంధించిన సమాచారం అందించాలన్నారు. నామినేషన్ల స్వీకరణకు తగిన కౌంటర్లు ఉండాలన్నారు. ఎన్నికల విధులలో పాల్గొంటున్న అధికారులు, పంచాయతీ కార్యదర్శులు గుర్తింపు కార్డులను ధరించాలని సూచించారు. నాగారం క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో రవి, ఎంపీడీవో సుమనవాణి, తహసిల్దార్ కిరణ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# గాయపడిన గీత కార్మికుడిని పరామర్శించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన గాదేగోని మల్లయ్య గౌడ్ తాటి చెట్టు పై నుండి పడగా గీత కార్మికునికి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి నల్లబెల్లి గ్రామానికి చెందిన మల్లయ్య గౌడ్ తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదా వశత్తు కాలు జరి కింద పడగా తీవ్రగాయాలవగా వెంటనే సమీపంలోని గీత కార్మికులు, కుటుంబ సభ్యులు వరంగల్ లోని ఎం జి ఎం హాస్పిటల్ కు తరలించడం జరిగింది. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న మల్లయ్య గౌడ్ ను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ మల్లయ్య గౌడ్ గాయపడిన విషయం స్టేట్ బీసీ కార్పొరేషన్, ఆబకారి శాఖకు వివరాలు పంపించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం వెంటనే నిరుపేద గీత కార్మికుడైన మల్లయ్య గౌడ్ హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 25 వేలు, 5 లక్షలు ఎక్స్ గ్రేషియా అందించి ఆదుకోవాలని రమేష్ గౌడ్, డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్, గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్ బొమ్మగాని శ్యామ్ కుమార్ గౌడ్, శ్రీ రాముల రమేష్, తోటకూరి సుమన్ గౌడ్, గాదెగోని రమేష్ గౌడ్, విజేందర్ గౌడ్, శ్రీ దర్ గౌడ్, మాజీ ఎంపిటీసి వీరాస్వామి, రుద్ర తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## బీజేపీ పార్టీ రాష్ట్ర సంగటనాత్మక కార్యశాలలో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకట రమణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తుక్కుగూడ లోని జె. బి కాన్వెన్షన్ లో జరిగిన భారతీయ జనతా పార్టీ ప్రదేశ్ సంగట నాత్మక కార్యశాల రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నరపరాజు రాంచందర్ రావు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్గనైజేషన్ సంతోష్ బిఎల్ జీ, బిజెపి తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ బిజెపి జాతీయ జాయింట్ జనరల్ సెక్రటరీ ఆర్గనైజేషన్ శివప్రకాష్ జీ రాజ్యసభ సభ్యులు- జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు లక్ష్మణ్ తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడం, బూత్-స్థాయి కార్యకలాపాలను విస్తరించడం కీలకమైన సంస్థాగత చర్యలను చేపట్టడం కోసం రోడ్‌మ్యాప్‌పై మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యశాలలో వారితో పాటు పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ పాల్గొన్నారు.










## ప్రజలకు ఎంతో ప్రయోజకరం సేఫ్ ఆన్ పవర్ ప్యూరిఫైర్

### ప్రతి ఇంటిలో ప్రతి షాప్ లో ఉండవలసిన పరికరం

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి
నవంబర్ 30:

ఆధునిక విద్యుత్ భద్రతా సాంకేతికతతో రూపొందించిన సేఫ్ ఆన్ పవర్ ప్యూరీఫైర్ కొత్తగా మార్కెట్లోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా స్థానిక గోరిల్లా పార్క్‌లో ఈ యంత్రాన్ని ప్రారంభించారు అనంతరం జరిగిన అవగాహన సమావేశంలో ఉత్పత్తి యొక్క ప్రత్యేక ప్రయోజనాలను కంపెనీ ప్రతినిధులు ప్రజలకు వివరించారు. సేఫ్ ఆన్ పవర్ ప్యూరీఫైర్‌లో ఉన్న ప్రధాన ప్రత్యేకతలను వివరించారు షాక్ ప్రూఫ్ టెక్నాలజీ, ఫైర్ ప్రూఫ్ ప్రొటెక్షన్, సర్జ్ %ఒ% స్పైక్ వోల్టేజ్ ప్రొటెక్షన్, ఓవర్లోడ్ ప్రొటెక్షన్, వోల్టేజ్ స్టెబిలైజేషన్ టెక్నాలజీ గురించి ఈ కార్యక్రమంలో వివరణాత్మకంగా వివరించారు. అత్యంత ఆకర్షణీయమైన అంశం ఏమిటంటే, కార్యక్రమంలో లైవ్ డెమోన్స్ట్రేషన్ కూడా నిర్వహించారు. లైవ్ పవర్ ఉన్న వైర్‌ను ప్రజలు నేరుగా తాకినప్పటికీ ఏ మాత్రం విద్యుత్ షాక్ రాకుండా ఉండటం చూసి అందరూ ఆశ్చర్యపోయారు. ఇదే విధంగా, ఫైర్ ప్రూఫ్ మరియు షార్ట్ సర్క్యూట్ రక్షణ టెక్నాలజీ లను పరీక్షించి చూపించారు. ఫేజ్ మరియు న్యూట్రల్ వైర్లను ఒకేసారి తాకగానే యంత్రం వెంటనే పవర్‌ను కట్ చేసి ప్రమాదాన్ని నివారించడం ప్రజలను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కంపెనీ ఛానల్ పార్ట్నర్స్ ప్రసాద్, పి. శ్రీనివాసరావు, వి. మల్లికార్జునరావు, పి. అశోక్ కుమార్, పి. దుర్గా రావు, సి హెచ్. లెనిన్, ఏ. పానకాల రావు పాల్గొన్నారు. ఖమ్మం ప్రజలకు సేఫ్ ఆన్ పవర్ ప్యూరిఫైర్ ఇచ్చే 360° విద్యుత్ రక్షణ గురించి వారు వివరించి, ప్రతి ఇంటికి, ప్రతి షాపుకు, ప్రతి పరిశ్రమకు ఈ పరికరం తప్పనిసరిగా అవసరమని తెలియజేశారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, సేఫ్ ఆన్ పవర్ ప్యూరిఫైర్ సంవత్సరం 2012 లో స్థాపించి ప్రపంచ వ్యాప్త పేటెంట్ పొందిన మరియు దేశంలోనే ఏకైక అత్యాధునిక విద్యుత్ భద్రతా పరికరం అని, ఇది విద్యుత్ ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు, ఓవర్లోడ్ సమస్యలను పూర్తిగా నివారించడానికి రూపొందించబడిందని తెలిపారు. అంతేకాకుండా ప్రముఖ కంపెనీలైన టాటా, బిర్లా కంపెనీలు ఈ పరికరాన్ని ఉపయోగిస్తున్నాయి అని తెలిపారు.




## డిసెంబర్ 3న జర్నలిస్టుల సమస్యలపై మహా ధర్నా

టీయుడబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీయు డబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో హైదరాబాద్ లో డిసెంబర్ 3న మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టీయుడబ్ల్యూజె (ఐజేయూ) జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్ తెలిపారు. ఆదివారం హనుమకొండ బాల సముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 3న హైదరాబాద్ లో నిర్వహించతలపెట్టిన మహా ధర్నా కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు తక్షణమే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, ఆరోగ్య భీమా పథకాన్ని పునరుద్ధరించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, వృత్తి కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలని జర్నలిస్టులు పెద్దపెట్టున నినాదాలు చేశారు.అనంతరం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి,తోట సుధాకర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం తాత్సార దోరణి అవలంబిస్తూ కాలయాపన చేస్తున్నదని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా నిర్లక్ష్యం వహిస్తున్నదని, ఈ క్రమంలో ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు వడిసెంబర్ 3న హైదారాబాద్ మాసాబ్ ట్యాంక్ రాష్ట్రసమాచార కమీషనర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు మహా ధర్నా నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీల నాయకులు, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజె (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, జాతీయ కౌన్సిల్ సభ్యులు పీవీ మదన్ మోహన్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశవ మూర్తి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, సహాయ కార్యదర్శి డాక్టర్ పాడిశెట్టి విష్ణు వర్ధన్, సీనియర్ నాయకులు సిహెచ్ సోమనర్సయ్య, ఎం. రాజేంద్రప్రసాద్, అనుముల రవి, దేవేందర్, ఎండి ఉస్మాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.




## సెల్ టవర్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ గ్రామస్థులు ఆందోళన..!

నీలగిరి వార్త వైరా:

వైరా మండల పరిధిలో సిరిపురం కేజీ గ్రామంలో సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలి అని గ్రామస్తులు నిరసన తెలిపారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా, నిబంధనలకు విరుద్ధంగా టవర్ల నిర్మాణం జరుగుతుండడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే దారిలో సెల్ టవర్ నిర్మాణం చేపట్టడం వల్ల వృద్ధులు,చిన్నారులు, గర్భిణులపై తీవ్ర ప్రభా వం చూపి చర్మ సంబంధిత, క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని స్థానిక పంచాయతీ సెక్రెటరీ కి మరియు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వెంటనే విచారణ జరిపించి నిర్మాణ పనులను నిలిపివేయాలని అధికారులను కోరారు.



## నామినేషన్ కేంద్రాలు పరిశీలించిన కలెక్టర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద ఆదివారం పరిశీలించారు.సంగెంమండలం నల్లబెల్లి, ఎల్లుగు రంగాపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ ఆర్‌ఓ కేంద్రాలను పోస్టల్ బ్యాలెట్, హెల్ప్ డెస్క్ పరిశీలించారు. ఆర్‌ఓ కేంద్రాల్లో అభ్యర్థుల కోసం కల్పించిన సహాయ కేంద్రం, వసతులు పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు.పరిశీలనలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, తహసీల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.



## బృందా చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమం

కొవ్వూరు నీలగిరి వర్త వదినది

తాళ్లపూడి : గోపాలపురం మండలం గోపవరం గ్రామానికి చెందిన చిరు ఉద్యోగులు, యువత ఒక సామాజిక శక్తిగా ఏర్పడి సమాజంలో అంగ వైకల్యం మరియు ప్రకృతి ప్రభావిత బారిన పడిన వారి పట్ల ఒక గొప్ప సామాజిక స్పృహతో ఏర్పడి బాధితులకు సహాయం అందించడానికి ఏర్పడినదే బృంద చారిటబుల్ ట్రస్ట్. యుటిఎఫ్ గోపాలపురం మండల శాఖ ద్వారా బృంద చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వేళ్ళ చింతల గూడెం గ్రామ ఉపాధ్యాయులు కొయ్య శ్రీనివాసరావు కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల సహకారంతో 40 వేల రూపాయలు సేకరించి గోపాలపురం మండల పోలీస్ స్టేషన్ ఎస్సై పెనుమాక మనోహర్ సమక్షంలో ఉపాధ్యాయ కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. బృందా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను ఉపాధ్యాయులు అభినందించారు. ప్రతి అడుగు ప్రజా శ్రేయస్సు కొరకు మా బృంద చారిటబుల్ ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తుందని ట్రస్ట్ మెంబర్స్ జాలిపర్తి శ్యాంబాబు, నారికిమెల్లి ప్రవీణ్ కుమార్, చాపల నాగరాజు మరియు పూలపల్లి గణేష్ లు తెలియజేశారు.



## నేటి ప్రజావాణి రద్దు

### కమిషనర్ చాహాత్ బాజ్ పాయి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బల్దియా ప్రధాన కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం సోమవారం నిర్వహిస్తున్న దృష్ట్యా డిసెంబర్ 1వ తేదీన సోమవారం జిడబ్ల్యు ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిడబ్ల్యూఎంసీ కమిషనర్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి నేటొక ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని గమనించి గ్రేటర్ వరంగల్ నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు బల్దియా కార్యాలయానికి రాకూడదని కమిషనర్ కోరారు.

## మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ సమావేశం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

చాగల్లు-కొవ్వూరు మండలం మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ఆదివారం సమావేశం ఊనగట్ల మానవత సభ్యులు సహకారంతో నందిగం వెంకటకృష్ణారావు విశ్రాంతి మందిరం ఆవరణలో జరిగిన సమావేశానికి విశిష్ట అతిధులుగా చాగల్లు-కొవ్వూరు మండలం మానవత అభివృద్ధి కమిటీ ఛైర్మన్ శ్రీ ఆళ్ళ హరిశ్చంద్రప్రసాద్ (హరిబాబు), కలవలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు శ్రీ అబ్బూరి సీతయ్య పశివేదల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు గారపాటి రామచంద్రరావు ఊనగట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు శ్రీ బొల్లిన నాగేంద్ర కు మానవత తరుపున రైతుల ప్రతినిధులకు మరియు ఎన్ఆర్ఐ డైరెక్టర్లు శ ఆతుకూరి వెంకటేశ్వరరావు, వీరవనేని దశరథ రామారావులను శాలువాతో సత్కరించి, మానవత మెమెంటోను హరిబాబు మానవత పెద్దల చేతుల మీదుగా సత్కారం చేయడం జరిగింది, తదనంతరం జరిగిన కార్యక్రమంలో మీనానగరం గ్రామానికి చెందిన కుమారి పుల్లూరి దివ్య (6 వతరగతి) విద్యార్థిని కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో ఆమె చదువుకు ఆటంకం కలుగుతుందని మీనానగరం గ్రామ మానవత కన్వీనర్ శ్రీ మేకరాజు ద్వారా సమాచారం తెలుసుకున్న మానవత ప్రెసిడెంట్ ప్రసాద్ వారి భార్యలకు విషయం తెలిపి వారి ఆవేదంతో మానవత తరుపున రు.5 వేల రూపాయల చెక్కును ఆవిద్యార్థిని అమ్మమ్మ చేతికి అందజేయడం జరిగిందని, ఈసమావేశంలో సుమారు 70 మంది మానవత సభ్యులు పాల్గొన్నారు



## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా అధికారులు ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# పేద విద్యార్థులకు సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్

## రాజన్న సిరిసిల్ల ఆర్థిక చేయూత

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సిరిసిల్ల పేద కుటుంబానికి చెందిన చదువులో రాణించే విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం అన్న సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సిరిసిల్ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లాకు చెందిన ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న నిరుపేద కుటుం బాలకు చెందిన 8 మంది విద్యార్థులు పుట్ట రీచా సిలివరి వికాస వర్ధన్ గుగ్గిల్ల అలేఖ్య ఎర్ర వెల్లి అక్షయ ఈ పూజశ్రీ, చీకట్ల అక్షయ, కన్నం చందు జిల్ల వర్షిత విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదువేల రూపాయల చొప్పున అందించడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులు మూతి దేవిరెడ్డి మాట్లాడుతూ సామాజిక దృక్పథం కలిగిన మిత్రులతో ఏర్పాటుచేసిన ఈ సంస్థ అన్నివేళలా ఎల్లప్పుడూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు అండగా ఉంటుందని భవిష్యత్తులో ఉన్న స్థాయికి చేరుకోవడంలో ఈ సంస్థ తోడ్పాటు అందిస్తుందని తెలియజేశారు. ఉపాధ్యక్షులు పంజాల వెంకటేశ్వర్లు చంద్రం పాతూరు మహేందర్ రెడ్డి మధుకర్ రావు దుమాల రామ్నాథ్ రెడ్డి గోవర్ధన్ రాజలింగారెడ్డి మదుసూదన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి బాల్రెడ్డి, భూస రాజేందర్ గోవర్ధన్ రెడ్డి సిద్ధంశెట్టి శ్రీనివాస్ సకినాల భాస్కర్ హనుమాన్లు తిరుపతి శ్రీకాంత్ రెడ్డి శ్రీనివాస్ శేఖర్ రెడ్డి ఆనంద్ రెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన మంత్రి అడ్లూరి, జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సత్యంబీ తక్షణ సహాయం, రుణాల మంజూరు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

చొప్పదండి నియోజకవర్గంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టులో శనివారం రాత్రి జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగిన నేపథ్యంలో నేడు (ఆదివారం) రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి లతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు డా మేడిపల్లి సత్యం బాధితులను పరామర్శిం చారుఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు తక్షణమే ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు, వారి భవిష్యత్తుకు ప్రభుత్వం తరపున పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తక్షణ ఆర్థిక సహాయం బాధిత ప్రతి కుటుంబానికి ?20,000 చొప్పున తక్షణ సహాయాన్ని మంజూరు చేశారు. బాధిత కుటుంబాలకు మహిళా సంఘాల ద్వారా వడ్డీ లేని రూ. 5 లక్షల చొప్పున రుణాలు అందించేందుకు చర్యలు తీసుకున్నారు. రేపు (సోమవారం) నుంచే దగ్ధమైన దుకాణాల స్థానంలో కొత్తగా రేకుల షెడ్ల పునర్నిర్మాణం పనులు ప్రారంభిస్తామని, అలాగే వారికి అవసరమైన విద్యుత్ కనెక్షన్లు కూడా వెంటనే ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు భవిష్యత్తులో కూడా బాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుం టుందని, కోల్పోయిన జీవనాన్ని తిరిగి నిలదొక్కుకోవడానికి సాయమందిస్తుందని శాసనసభ్యులు డా.మేడిపల్లి సత్యం భరోసా ఇచ్చారు



# “ఒక అడుగు గాంధీ”

**పాదయాత్రలో పాల్గొన్న నిఫారాష్ట్ర అధ్యక్షులు యాదవ రాజును సన్మానించిన కోలగని శ్రీనివాస్**

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

ఒక అడుగు గాంధీ పేరిట చేపట్టిన పాదయాత్రలో పాల్గొన్న నిఫా రాష్ట్ర అధ్యక్షులు యాదవ రాజు ని ఆదివారం రోజున మాజీ కార్పొరేటర్ , నిఫా రాష్ట్ర సెక్రెటరీ కోలగాని శ్రీనివాస్ , వారి మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత రాజు మాట్లాడుతూ చిన్నతనం నుండి గురువుల వద్ద ప్రేరణ పొందిన అనేక విషయాలు , అంశాలు తనను ఎంతో ప్రభావితం చేశా యన్నారు. ముఖ్యంగా స్కౌట్ వెడ్స్ ఎన్ఎస్ఎస్, ఎన్వైపి, నిఫా ,నెహ్రూ కేంద్ర లాంటి సంస్థలు ఇచ్చినటువంటి స్ఫూర్తి ఎంతో గొప్పదనీ, అందులో ప్రధానంగా వివేకానంద ల వారి జీవిత చరిత్ర గాంధీ యొక్క జీవిత చరిత్ర తన జీవితం పైన ఎంతో ప్రభావం చూపెట్టాయన్నారు. ఎంతోమంది మహాను భావుల ను ఆదర్శంగా తీసుకొని అనేక సేవా కార్యక్రమాలను నిర్వహి0చినట్లు తెలిపారు. నిఫా కార్యదర్శి కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పాదయాత్ర అక్టోబర్ 2, 156వ గాంధీ జయంతి సందర్భంగా వారణాసి లో మొదలయ్యి నవంబర్ 26 తారీకు భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో ముగిసిందన్నారు. ఈ పాదయాత్రలో పాల్గొనడానికి తెలంగాణ రాష్ట్రం నుండి ఏడు మంది సభ్యులకు అవకాశం వచ్చిందన్నారు. ముఖ్యంగా నీఫా రాష్ట్ర అధ్యక్షులు యాదవ రాజు గత 35 సంవత్సరాల నుండి అనేక స్వచ్ఛంద , సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక జాతీయ అంతర్జాతీయ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారన్నారు. ప్రకృతి వైపరీత్యాలకు తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుని సేవలు అందిస్తూ ఎంతో మంది యువతకు యాదవ రాజు ప్రేరణగా స్ఫూర్తి గా నిలిచారన్నారు. దుర్గా యూత్ సభ్యులు ఎన్వైపి రాష్ట్ర కోశాధికారి గొల్లతిరుపతి మాట్లాడుతూ గత అనేక సంవత్సరాల నుంచి స్కూలు పిల్లలను , కళాశాల యువతను , మీద స్వచ్ఛంద సంస్థల యొక్క ప్రతినిధులను అనేకమందిని ఈ దేశ సేవలోకి ఆహ్వానిస్తూ ప్రేరణిస్తున్నటువంటి ఒక గొప్ప సామాజిక కార్యకర్త యాదవ రాజు అని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో సత్యనారాయణ, కొలగాని శ్రవణ్, వేల్పుల సాయి కిరణ్, రాహుల్ , చందన్ తదితరులు పాల్గొన్నారు.




# డిసెంబర్ 1నుండి పార్లమెంటు సమావేశాల్లో బీసీ బిల్లులపై రాష్ట్ర ఎంపీలు 16 మంది ప్రశ్నించాలి

**పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్ర అఖిలపక్షం,బీసీ జేఏసీ నేతలతో ప్రధానిని రాష్ట్రపతిని కలిసి ఒత్తిడి పెంచాలి పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ -ఉత్తర తెలంగాణలి**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

స్థానిక సంస్థల్లో విద్య ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు కల్పిస్తూ బిల్ నెంబర్ 3, బిల్ నెంబర్ 4 లను రాష్ట్ర ఉభయ సభల్లో మార్చ్ 17 న ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపిన బీసీ బిల్లులు గత 9 మాసాలనుండి కేంద్రంలో ఉలుకు పలుకు లేక ,అసెంబ్లీలో చర్చకు రాకపోవడం బీసీల పట్ల చిత్త శుద్ధి లేకపోవడమేనని ఈ రోజు వేములవాడ బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో జరిగిన ముఖ్య బీసీ నేతల సమావేశంలో పాల్గొన్న బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ తీవ్ర ఆవేదనను వ్యక్తపరిచారు. డిసెంబర్ 1 వ తేదీ నుండి డిసెంబర్ 19 వ తేది వరకు జరుగనున్న పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఇండియా కూటమి పక్షాణ రాహుల్ గాంధీ గారు పెండింగ్లో నున్న బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదంకై ,చర్చకు పార్లమెంట్లో ప్రవేటు బిల్లును ప్రవేశపెట్టాలని,అట్టి బిల్లుపై రాష్ట్ర జాతీయ ఎంపీలు 16 మంది చర్చించాలని,చర్చకు పట్టు బట్టాలని,అవసరమైతే పార్లమెంటును స్థంబింపజేయాలని రాష్ట్ర జాతీయ పార్టీల ఎంపీలను నరేందర్ కోరారు.అసెంబ్లీ సాక్షిగా సిఎం రేవంత్ అఖిలపక్షాన్ని డిల్లీకి తీసుకెళ్తానని ప్రకటించినట్లుగా,డిసెంబర్ 1 నుండి 19 వరకు జరుగనున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో తెలంగాణ అఖిలపక్షాన్ని,బీసీ జేఏసీ నేతలను డిల్లీకి తీసుకెళ్ళి ప్రధానిని,రాష్ట్రపతిని కల్పించి బీసీ బిల్లులు రెండు ఆమోధంకై ఒత్తిడి పెంచాలని సిఎంను నరేందర్ అన్నారు లేని ఎడల అసెంబ్లీని పార్లమెంటును,ఢిల్లీని రాష్ట్ర బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ముట్టడించడం ఖాయమన్నారు సమావేశంలో జిల్లా బీసీ నేతలు ఇల్లందుల వెంకటేష్,ఉయ్యాల భూమయ్య గౌడ్,చింతలకోటి రామస్వామి గౌడ్,వాసంపెల్లి దేవయ్య కె.ప్రభాకర్, మ్యాన రాజేష్ తదితరులు పాల్గొన్నారు




# తెలంగాణ జాగృతి బీసీ సెల్ అధ్యక్షుడిగా శ్రీరాముల రమేష్ నూతన నియామకం

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవితక్క చేతుల మీదుగా కండువా కప్పి శ్రీరాముల రమేష్ ను జాగృతి(బీసీ) కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా నియమించడం జరిగింది. అనంతరం శ్రీరాముల రమేష్ మాట్లాడుతూ సామాజిక తెలంగాణ లక్ష్యంగా పోరాడుతున్న కవితక్క బాటలో నడుస్తామని అన్నారు. నన్ను నియమించినందుకు జాగృతి అధీ నేత్రి కవితక్క కి ,జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ .రూప్సింగ్ కి, జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ కి, సహకరించిన తోటి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు..




# భీమేశ్వర స్వామి ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ ఏర్పాట్లను పర్యవేక్షించిన ఈఓ రమాదేవి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం సెలవు దినం సందర్భంగా భక్తుల రద్దీ బాగా పెరిగింది. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) శ్రీమతి రమాదేవి ఏర్పాట్లను పర్యవేక్షించారు ఉచిత దర్శనం, కోడె క్యూలైన్లు, క్యూలైన్లలో భక్తులకు ఎండ తగలకుండా ఏర్పాటు చేసిన టెంట్లు అన్న పూజ టిక్కెట్లు 300 టికెట్ దర్శనం తదుపరి వసతులు న్నింటినీ పరిశీలించారు వారి వెంట ఈఈ రాజేష్, డీఈ మైపాల్ రెడ్డి, ఏఈవోలు బ్రహ్మన్న గారి శ్రీనివాస్, శ్రావణ్ కుమార్ అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ రాజేందర్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, ఎస్పీఎఫ్ సిబ్బంది, ఆలయ ఉద్యోగులు ఉన్నారు.





# శ్రీ వరాల లక్ష్మీనృసింహస్వామి గిరి ప్రదక్షిణము

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తేదీ.01-12-2025-సోమవారం ఉదయం 8గం. నుండి. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం లచ్చపేట గ్రామం పుట్టలు,గుట్టలు,కొండలు,కోనలు పచ్చని ప్రకృతి సోయగాలకు నిలయం అయినటువంటి ప్రాంత గుండ్లలో వెలసిన,పురాతన,కోరిన-వరాలను కురిపించే లక్ష్మీనరసింహస్వామి గుడి చుట్టూ 3 కిలోమీటర్ల గిరి ప్రదక్షిణము వందలాదిమంది భక్తులచే అత్యంత వైభవముగా జరుగును. తదుపరి తీర్థ ప్రసాద వితరణ ఉండును.ఈ గిరి ప్రదక్షిణలో ముఖ్య అతిథులుగా చిలుకూరు శివాలయం ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ.సురేశ్ ఆత్మరామ్ మహారాజ్, మరియు కామారెడ్డి సంకష్టహర మహాగణపతి క్షేత్ర వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ, స్థానిక పురోహితులు, బ్రహ్మశ్రీ జయరాం పాల్గొంటున్నారు. అవకాశము కల్పించుకొని తప్పక పాల్గొని భగవదను గ్రహ పాత్రులు కాగలరని ధర్మాచారి, దేవాచారి తెలియజేశారు.



# మోహినికుంట మల్లికార్జున స్వామి వారి కల్యాణంలో రాష్ట్ర ప్రభుత్వ విప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం నర్సింగపూర్ గ్రామంలో కొలువైన శ్రీ మోహిని కుంట మల్లికార్జున స్వామి వారి కల్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయఅర్చకులు కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ ను సన్మానించారు ఇచట ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ కార్యవర్గం అధికారులు కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు



# యాదవ సామాజిక వర్గానికి చెందిన మామిడి యాదగిరి యాదవ్ పై కోమటిరెడ్డి అనుచరులు వీరంగం

**సర్పంచ్ ఎన్నికల నామినేషన్ దాఖలు చేస్తున్న కిడ్నాప్ చేసి వీరంగం**

**దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల మహేందర్ యాదవ్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం, ఎల్లమ్మగూడెం గ్రామంలో మంత్రి కోమటిరెడ్డి అనుచరులు వీరంగం సృష్టించారు సర్పంచ్ ఎన్నికల నామినేషన్ సందర్భంగా ఎల్లమ్మగూడెం గ్రామంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన చెందిన మామిడి నాగలక్ష్మి భర్త యాదగిరి యాదవ్ సిద్ధం అయ్యారు కోమటిరెడ్డి అనుచరులు అయిన బోల్ల వెంకట్ రెడ్డి ఉట్కూరి సందీప్ రెడ్డి మా మీదే నామినేషన్ వేస్తావా అంటూ యాదగిరిని కిడ్నాప్ చేసి కత్తితో దాడి చేసి నోట్లో మూత్రం పోసి దారుణంగా కొట్టారు దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం వెంటనే కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మంత్రి వర్గం నుంచి భర్త రఫ్ చేయాలని అలాగే ఈ దాడికి పాల్పడిన వ్యక్తులను వెంటనే శిక్షించాలని ఏమి పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరిస్తున్నాం. ప్రభుత్వంలో ఉండి మంత్రి సోయి లేకుండా బీసీల మీద యాదవుల మీద చంపుతాను బెదిరించడం మీరు మంత్రి అయినందుకు తెలంగాణ సమయం సిగ్గుపడుతుంది ఇకనైనా మానుకో లేక పోతే తీవ్ర పరిణామాలు ఉంటాయి హెచ్చరిస్తున్నాం అని అఖిల భారత యాదవ మహాసభ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల మహేందర్ యాదవ్ తెలిపారు



# కీ.శే. కోడూరి రవీందర్ స్మారక క్రికెట్ పోటీలు

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

ఇంటర్నేషనల్ ఫోక్ నృత్య కళాకారులు కీ.శే. కోడూరి రవీందర్ స్మారక క్రికెట్ పోటీలు కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో ప్రారంభమయ్యాయి.. కీ. శే.లు కోడూరి రవీందర్ కుమారులు, క్రికెట్ పోటీ నిర్వాహకులు కోడూరి అంబరీష్, ఏపీపీ చంద్ర, (గోల్డెన్ యూత్) ఆధ్వర్యంలో చేపట్టిన గల్లీ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు 37వ డివిజన్ యూత్ కోసం చేపట్టారు.. ఈ క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ , ముగింపు కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్, మాజీ మేయర్ సునీల్ రావు, తాజా మాజీ కార్పొరేటర్ వంగల పవన్, రిషి కాన్వెంట్ చైర్మన్ చెన్నప్ప, క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు మహేందర్, జనరల్ సెక్రెటరీ మురళీధర్, టీఎన్జీవో కరీంనగర్ అధ్యక్షులు దారం శ్రీనివాస్, టీజీవో ప్రెసిడెంట్ కాళీ చరణ్, నేషనల్ టీం సీనియర్ క్రికెట్ ప్లేయర్ సుధాకర్ అట్టు లు, టి ఆర్ వి కే ఎస్ ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రకాష్, కోడూరి హరికృష్ణ లుహాజరయ్యారు. ఆదివారం రోజున సాయంత్రం క్రికెట్ పోటీ విన్నర్ , రన్నర్ లకు బహుమతులను అందజేశారు.




# అల్ ఇండియా బీడీ, సిగార్, టోబాకో వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధ జాతీయ కౌన్సిల్ ప్రతినిధుల సమావేశం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలో, అల్ ఇండియా బీడీ, సిగార్, టోబాకో వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధ, జాతీయ కౌన్సిల్ ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ బీడీ సంక్షేమ శాఖ ద్వారా బీడీ కార్మిక పిల్లలకు స్కాలర్షిప్, ఇంటి నిర్మానానికి సహాయం, ప్రతి జిల్లాలో ఈఎస్ఐ హాస్పిటల్, సంచార వైద్యశాల ఈ పిఎఫ్ ద్వారా కనీస పెన్షన్ 6000,దేశ వ్యాప్తంగా వెయ్యి బీడీలకు 300రూపాయలు వేతనం, ప్రతినెల బీడీ కార్మికులకు బ్యాంక్ ద్వారా కాకుండా నేరుగా వేతనం చెల్లించుట చేయాలని, నెలలో 26రోజులు పని ఉండేలా చూడాలని, మంచి తునికాకు, తాంబాకు సరైన విదంగా వెయ్యాలని ఆధార్ తో సంబంధం లేకుండా క్లెయిమ్ లను స్వీకరించాలని, అలియాస్, ఫ్యామిలీ మెంబెర్ సర్టిఫికెట్, ససెషన్ లాంటివి అడగకుండా వారసులు ఇచ్చే ప్రూఫ్ ల ఆధారంగా బెనిఫిట్స్ అందించాలని, బీడీ రంగ అన్ని రకాల సమస్యలపై భవిష్యత్తు పోరాటాలు నిర్ణయం చేసి, సేవ్ ఇండియా -సేవ్ బీడీ వర్కర్స్ నినాదంతో చలో ఢిల్లీ ప్రోగ్రామ్ నిర్వహిస్తామని, సమస్యల పరిస్కారం కోసం కేంద్ర మంత్రులు, లేబర్ డిపార్ట్మెంట్, లను కలిసి సమస్యలను వివరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కాశివిశ్వనాదం నేషనల్ జనరల్ సెక్రెటరీ, నవాబ్ విలాస్, దేవదాస్, రాంబిలస్ శర్మ, నభీందు గారా శపన్ చందా కడారి. రాములు, అజ్జ. వేణు, వడ్డెపెల్లి. లక్ష్మన్, కే వి అనసూర్య, రైసుద్దీన్, అసద్ జమాల్ కదేరి,యునస్, సుతారీ. రాములు,ఆది. రంగారెడ్డి,ముక్రమ్, గోవర్ధన్, లక్ష్మన్, బానుచందర్ శాంత గాజుల. లింగం కొక్కుల శాంతా పండుగ. పోచమల్లు, మోయినొద్దీన్ న్యాలపెల్లి భారతి సగున. షర్మిల తదితరులు పాల్గొన్నారు.






# జర్నలిస్టు సమస్యలపై టి.యు.బ్ల్యూ.జె పిలుపుకు మద్దతుగా టి.జే.ఏ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యుడు, తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ సలహాదారు ఉప్పల లక్ష్మణ్ సూచన మేరకు బుధవారం ఉదయం 11 గంటలకు సమాచార శాఖ కార్యాలయంలో వివిధ జర్నలిస్టు సమస్యలపై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ చేయనున్న ధర్నాకు మద్దతుగా తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టి జే ఏ) కూడా పాల్గొంటుందని టిజేఏ రాష్ట్ర అధ్యక్షుడు కదిరి వెంకటరమణారావు, రాష్ట్ర కార్యదర్శి ఘోరీ, ఎన్ యూ జే ఐ ఉపాధ్యక్షుడు రాజేంద్రనాథ్ లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అక్రిడేషన్ ,హెల్త్ కార్డ్స్, ఇన్సూరెన్స్, బస్ పాసులు,ట్రైన్ పాసులు,ఇండ్ల స్థలాలు, ఇండ్లు తదితర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చి పరిష్కారం లభించాలని టి యూ బ్ల్యూ జే చేయతలపెట్టిన ధర్నాకు టి జే ఏ సంపూర్ణ మద్దతు ఇస్తుందని రాష్ట్ర,జిల్లాల వారిగా నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా టీజేఏ యూనియన్ కూడా ఈ సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు.

# మొదటి విడత నామినేషన్లు పూర్తి

**నామినేషన్ల వివరాలు వెల్లడించిన అధికారులు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో మొదటి విడత నామినేషన్ల ఘట్టం పూర్తయింది. మొదటి విడతలో 167 సర్పంచ్ స్థానాలు, 1,520 వార్డులకు ఎన్నికలు జరగాల్సి ఉంది. మూడు రోజుల్లో 167 సర్పంచ్ స్థానాలకు 1,224 నామినేషన్లు దాఖలు కాగా 1,520 వార్డు స్థానాలకు 3,832 నామినేషన్లు దాఖలయ్యాయి. మొదటి విడత ఎన్నిక డిసెంబర్ 11న జరగనుంది. మండలాల వారీగా నామినేషన్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.మాచారెడ్డి లో 25 సర్పంచ్? స్థానాలకు గాను 211 నామినేషన్లు, 196 వార్డులకు గాను 435 నామినేషన్లు వచ్చాయి. అలాగే భిక్కనూర్ లో 18 సర్పంచ్ స్థానాలకు గాను 134 నామినేషన్లు, 182 వార్డులకు గాను 544 నామినేషన్లు, తాడ్వాయి లో 18 సర్పంచ్? స్థానాలకు 111, 168 వార్డులకు గాను 348 నామినేషన్లు వచ్చాయి. సదాశివ నగర్?లో 24 సర్పంచ్?స్థానాలకు గాను.. 139 నామినేషన్లు, 214 వార్డులకు గాను 467 నామినేషన్లు దాఖలయ్యాయి. కామారెడ్డి లో 14 సర్పంచ్? స్థానాలకు గాను 121 నామినేషన్లు, 120వార్డులకు 356, రామారెడ్డి లో 18 సర్పంచ్? స్థానాలకు గాను 135 నామినేషన్లు, 166 సర్పంచ్? స్థానాలకు గాను 440, పాల్వంచలో 12 సర్పంచ్?లకు గాను 97, 110వార్డులకు 312 నామినేషన్లు వచ్చాయి. దోమకొండ లో 9 సర్పంచ్?లకు గాను 74 నామినేషన్లు, 96 వార్డులకు గాను 286 నామినేషన్లు,రాజంపేటలో 18 సర్పంచ్? స్థానాలకు 132నామినేషన్లు 158 వార్డులకు గాను 368, బీబీపేట లో 11 సర్పంచ్? స్థానాలకు 70 నామినేషన్లు, 110వార్డు స్థానాలకు గాను 276 నామినేషన్లు దాఖలయ్యాయి. జిల్లాలో రెండవ విడత సర్పంచ్, వార్డు స్థానాల నామినేషన్లు మొదలయ్యాయి. ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాలలోని లింగంపేట, నాగిరెడ్డిపేట, గాంధారి, ఎల్లారెడ్డి, మహమ్మద్ నగర్, నిజాంసాగర్, పిట్లం మండలాలలో 197 గ్రామ పంచాయతీలలో సర్పంచ్, 1,654 వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరించడానికి 57 కేంద్రాలు ఏర్పాటు చేశారు. డిసెంబర్ 2 వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. డిసెంబర్ 14న ఎన్నిక జరగనుంది. 8 గ్రామాలలో 1,655 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.



# కార్మిక శ్రామిక వర్గాల ప్రతిబింబం మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మారుతి నగర్ ఆంజనేయ స్వామి ఆలయంలో అఖిలభారత యాదవ సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు బండి సదానందం యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఎంపీ గడ్డం వంశీకృష్ణ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు పిన్నేటి రఘునాథ్ రెడ్డి, బండి సదానందం యాదవ్, హరిక్రిష్ణ అధ్వర్యంలో అన్నదానం, రక్తదానం శిబిరం ఏర్పాటు చేసి కేకులు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షులు బండి సదానంద యాదవ్ మాట్లాడుతు రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి కుటుంబం ప్రజా సేవకు నిలువుటద్దం అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఎంపీ హోదాలో ఢిల్లీ పార్లమెంట్ కేంద్రంగా తన గళం వినిపించారని అన్నారు. చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయం సాధించి మంత్రి పదవి చేపట్టిన అనంతరం నియోజకవర్గ అభివృద్ధితో పాటు కార్మిక శాఖ మంత్రిగా కార్మిక, శ్రామిక వర్గానికి అంకిత భావంతో సేవలు అందిస్తున్నారు అని అన్నారు. మంత్రి వివేక్ మరెన్నో పుట్టినరోజు పండుగలు జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒడ్నాల శ్రీనివాస్, నల్ల రవి, రాగిడి రామ్ రెడ్డి పాల్గొన్నారు.




# ఆపద్బాంధవుడు అనాథ రక్షకుడు వివేక్ - రాకం సంతోష్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదినం పురస్కరించుకొని కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు మంచిర్యాల జిల్లా నృత్య కళా సమాఖ్య అధ్యక్షులు రాక సంతోష్. జిల్లాలోని మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు చేతుల మీదుగా మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు మిఠాయిలు, దుప్పట్లు పంచి మంత్రి వివేక్ వెంకటస్వామికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాకం సంతోష్ మాట్లాడుతు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సేవలు ఆదర్శప్రాయం అని అన్నారు. గడిచిన 25 సంవత్సరాలుగా స్వర్గీయ కాక వెంకటస్వామి నుండి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణల వరకు తనకు ఉన్న అనుబంధం గురించి తెలిపారు. గల్లి నుండి ఢిల్లీ వరకు ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా, అపద సమయంలో కాక కుటుంబ సభ్యులు అండగా నిలిచిన అనేక సందర్భాలను గుర్తు చేశారు. నిన్న హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాప నుండి ఢిల్లీలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జర్నలిస్ట్ వరకు అందరికి అండగా నిలిచిన ఆపద్బాంధవుడు అనాథ రక్షకుడు మంత్రి వివేక్ వెంకటస్వామి అని అన్నారు. అయినా చూపిన మార్గంలో గత రెండు దశాబ్దాలుగా తను సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందుకు మార్గనిర్దేశం చేసింది కాక కుటుంబం మాత్రమే అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం రావడానికి ప్రత్యేక పాత్ర పోషించిన వివేక్ వెంకటస్వామి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేసే అవకాశం ఆ దేవుడు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమాండ్ల మధు, జిల్లా నృత్య కళా సమైక్య సభ్యులు రామగిరి అర్జున్, వేల్పుల రమేష్ బాబు, వడ్ల సాయి పలువురు పాల్గొన్నారు




# నీలం చిన్న రాజు ఆదేశాల మేరకు రేపు నామినేషన్ దాఖలు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా భవానిపేట గ్రామంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. గ్రామంలో అత్యంత కీలకమైన సర్పంచ్ పదవికి నారాయణ నామినేషన్ దాఖలు చేయనున్నారని గ్రామ నాయకులు తెలిపారు. ఈ నామినేషన్ ప్రక్రియ నీలం చిన్న రాజు మరియు పైడి ఎల్లారెడ్డి ఆదేశాల మేరకు జరుగుతున్నట్టు వెల్లడించారు.వార్డు సభ్యులకు కూడా నామినేషన్లుసర్పంచ్ అభ్యర్థి నారాయణతో పాటు, ఇతర ముఖ్య నాయకులు కూడా వార్డు సభ్యులుగా నామినేషన్లు వేయడానికి సిద్ధమయ్యారు. కత్తుల కిషన్ షిఫ్ట్ కమిటీ దత్తు ఆరోవాడ్ తరఫున వార్డు నెంబర్గా నిలబడుతున్నారు.వీరి నామినేషన్కు మద్దతుగా అల్లం పండరి, పోచంపల్లి జంగ శివకుమార్ వంటి ముఖ్య నాయకులు ఏకమయ్యారు. ఈ సందర్భంగా వారు నాయకులు దర్శనం సత్యనారాయణ అన్నగారిని కలిసి తమ మద్దతు ప్రకటించారు.నారాయణ విజయం ఖాయమంటున్న గ్రామస్థులు.ఆయనకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని నాయకులు తెలిపారు ." కావునరేపు నామినేషన్ దాఖలు సందర్భంగా పెద్ద ఎత్తున కార్యకర్తలు, మద్దతుదారులు పాల్గొంటారని నాయకులు తెలియజేశారు.



# 'ది రాజా సాబ్' పోస్ట్ ప్రొడక్షన్ ఆలస్యం ప్రభాస్ అభిమానుల్లో ఆందోళన!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టుల్లో నటిస్తూ తన మార్కెట్‌ను మరింత పెంచుకుంటున్నారు. అదే సమయంలో ప్రేక్షకులు అతని ప్రతి సినిమా కోసం అపారమైన ఆసక్తితో ఎదురు చూస్తారు. ప్రభాస్ క్రేజీ ప్రాజెక్ట్‌లో ఒకటైన 'ది రాజా సాబ్' త్వరలో విడుదల కావాల్సి ఉంది. రొమాంటిక్, హారర్, కామెడీ కలిసిన యూనిక్ జానర్‌లో దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న ఈ చిత్రం మొదటి నుంచే సినీ వర్గాల్లో ప్రత్యేక చర్చనీయాంశమైంది. ముఖ్యంగా ప్రభాస్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించబోతున్నారని సమాచారం రావడంతో ఈ సినిమా పైన హైప్ ఇంకా పెరిగింది.మొదట ఈ సినిమా డిసెంబర్ 5, 2025న రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. కానీ తర్వాత విడుదల తేదీని సంక్రాంతి 2026 జనవరి 9కు మార్చారు. అయితే ఈ తేదీ కూడా ఖరారు కాలేదని ఇటీవల సోషల్ మీడియాలో ప్రచారమవుతోంది. ఈ అనుమానాల నడుమ మేకర్స్ ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేసి "సంక్రాంతికే వస్తున్నాం" అని క్లారిటీ ఇచ్చారు. అయినప్పటికీ ఇండస్ట్రీలో మాత్రం సరికొత్త మాటలు వినిపిస్తున్నాయి. ఇండస్ట్రీలో వినిపించే టాక్ ప్రకారం థియేట్రికల్, ఓటీటీ, సాటిలైట్ రైట్స్ వంటి కీలక డీల్స్ ఇంకా ఫైనల్ కాలేదట. ప్రభాస్ సినిమాలపై సాధారణంగా భారీ క్రేజ్ ఉండే నేపథ్యంలో ఇది కొంచెం ఆశ్చర్యకరంగా ఉంది.డిస్ట్రిబ్యూటర్లు రిస్క్ తీసుకోవడానికి మొహమాటపడుతున్నారని, సినిమా బజ్ ఆశించిన స్థాయిలో లేదని,కావలసిన రేంజ్‌లో ఆఫర్లు రాలేదని సమాచారం ప్రభాస్ నటించే 'స్పిరిట్' సినిమాకు ఇప్పటికే ?160 కోట్ల భారీ ఓటీటీ డీల్ కుదిరినట్లు వార్తలు వచ్చాయి. అయితే 'రాజా సాబ్' విషయంలో ఇంకా ఓటీటీ ఒప్పందం జరగకపోవడం చర్చనీయాంశమైంది. ఈ సినిమాకు విపరీతంగా ఉండటం వల్ల పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఆలస్యమవుతున్నాయట. గ్రాఫిక్స్ వర్క్ పూర్తికాకపోవడం కూడా విడుదల తేదీపై ప్రభావం చూపుతోంది. ఇటీవల విడుదలైన ఫస్ట్ సింగిల్ మంచి స్పందన తెచ్చుకున్నప్పటికీ, సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేయలేకపోయిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీనితో సినిమా నిజంగా సంక్రాంతికే వస్తుందా? లేక వాయిదా పడుతుందా? అనే సందేహాలు అభిమానుల్లో కనిపిస్తున్నాయి.

# 'దండోరా' నుంచి మనసును హత్తుకునే లవ్ సాంగ్ 'పిల్లా..' లిరికల్ వీడియో విడుదల!

'కలర్ ఫోటో', బ్లాక్‌బస్టర్ 'బెదురులంక 2012' వంటి విలక్షణమైన చిత్రాలను నిర్మించి తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నిర్మాణ సంస్థ లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్. ఈ బ్యానర్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న తాజా చిత్రం 'దండోరా'. ఈ చిత్రానికి మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు అమేజింగ్ రెస్పాన్స్ రావడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి.ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా, తాజాగా 'పిల్లా%ొ%' అనే లిరికల్ వీడియో సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ప్రేమలో ఉన్న ఓ యువకుడి మనసులోని ఉద్వేగాన్ని, ప్రియురాలి నుంచి ప్రేమ సిగ్నల్ కోసం పడే తపనను ఈ పాట ఎంతో అందంగా ఆవిష్కరిస్తుంది."దండోరా కొట్టుకుందురో.. గుండెల్లో కొత్తగుందిరో నింగి నేల ఇలా..దారి కుదిరిందెలా కళ్లారా చూడబోతినో.. కల్లోలం లాగ ఉంటదే దాగి దాగి అలా దగ్గరైపోయావే ఇలా పిల్లా ఇట్టసూడవే.. తొంగి నన్ను చూడవే.." అంటూ సాగే ఈ పాట మనసుల్ని హత్తుకుంటోంది. మార్క్ కె రాబిన్ సంగీత సారథ్యం వహిస్తోన్న సినిమాలోని ఈ పాటను అదితి భావరాజు, అనురాగ్ కులకర్ణి పాడిన ఈ పాటను పూర్ణా చారి రాశారు. ప్రేమికుల మనసుల్లో దాగిన భావాలను అందంగా ఆవిష్కరించిన పాట ఇది.

# యాక్టర్‌తో కాదు, క్రికెటర్‌తో డేటింగ్.. మృణాల్ రిలేషన్ షిప్ న్యూస్ వైరల్

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, అందాల హీరోయిన్ మృణాల్ ఠాకూర్ డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొన్ని నెలలుగా రూమర్స్ నెట్టింట హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే.. ఈ ఇద్దరూ మూవీ ఈవెంట్స్, ప్రైవేట్ పార్టీల్లో తరచూ కలిసి కనిపించడం, ఫోటోలు వైరల్ కావడం ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూర్చాయి. గతంలోనే మృణాల్ దీనిపై స్పందించినప్పటికీ తాజా పరిణామాలు మళ్లీ చర్చకు తావిచ్చాయి. మృణాల్ ఠాకూర్ తన తాజా హిందీ చిత్రం 'దో దివానే షెహర్ మే' టీజర్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఈ పోస్టుకు ధనుష్ "టీజర్ చాలా బాగుంది" అని కామెంట్ చేశాడు.దానికి మృణాల్ లవ్ సింబల్ తో రిప్లై ఇవ్వడం ఇంటర్నెట్‌లో సంచలనంగా మారింది. ఈ ఇద్దరి కామెంట్ల స్క్రీన్‌షాట్లు సోషల్ మీడియాలో వైరల్ కాగా, ఈ ఇద్దరు లవ్‌లో ఉన్నారని తెగ ప్రచారం చేశారు.అయితే అభిమానుల్లో మరొక వర్గం మాత్రం ఇది కేవలం ఫ్రెండ్లీ రిప్లై మాత్రమే. గతంలోనే మృణాల్ రూమర్స్‌ను ఖండించింది అంటూ చెప్పుకొచ్చారు. అయితే తాజా సమాచారం ప్రకారం మృణాల్ నటుడితో కాదు క్రికెటర్‌తో డేటింగ్‌లో ఉందంటూ కొత్త ప్రచారం మొదలైంది. టీమ్‌ఇండియా వైస్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్, మృణాల్ ఠాకూర్ రహస్యంగా డేటింగ్ చేస్తున్నారని సోషల్ మీడియాలో విపరీతమైన వార్తలు వస్తుండగా, ఇందులో నిజమెంత ఉందనే దానిపై క్లారిటీ కోసం ఎదురు చూస్తున్నారు. ఈ ఇద్దరి మధ్య ప్రేమ ఇటీవలే చిగురించిందని కొన్ని జాతీయ మీడియా సంస్థలు వెల్లడించాయి. అయితే ఈ ప్రేమ వ్యవహారాన్న గోప్యంగా ఉంచుకోవాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.ఇటీవలే ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో గాయపడిన శ్రేయస్ అయ్యర్ రెస్ట్‌లో ఉన్నాడు. క్రమంగా కోలుకునే ప్రయత్నం చేస్తున్నాడు. ఇదే సమయంలో హీరోయిన్ మృణాల్ ఠాకూర్‌తో శ్రేయస్ అయ్యర్ ప్రేమలో ఉన్నట్లు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీనిపై స్పందించిన మృణాల్.. నా కెరీర్‌లో ఇంకా చేయాల్సినవి చాలా ఉన్నాయి. నేను నా పనిపై ఫోకస్ చేస్తున్నా. నా వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడటం నాకు ఇష్టం లేదు అని పేర్కొంది. మరి దీనిపై క్లారిటీ రావలసి ఉంది.



# కెరీర్‌లో తొలిసారి.. ఘోస్ట్‌గా కనిపించబోతున్న దీపికాపదుకొనే.. !



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో వన్ ఆఫ్ లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న భామల్లో టాప్‌లో ఉంటుంది బాలీవుడ్ నటి దీపికా పదుకొనే . ప్రభాస్‌తో కల్కి 2898 ఏడీలో మెరిసిన ఈ బ్యూటీ సీక్వెల్‌లో నటించేందుకు మాత్రం నో చెప్పిందని తెలిసిందే. దీంతోపాటు సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో రాబోతున్న స్పిరిట్ ఆఫర్‌ను కూడా వద్దని చెప్పింది.ఈ భామ కెరీర్‌లో తొలిసారి డిఫరెంట్ రోల్ చేస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలువనుందన్న వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ తెరకెక్కించనున్న రెండు కొత్త ప్రాజెక్టుల్లో దీపికా పదుకొనే బెంగాలీ ఘోస్ట్ (దెయ్యం) శాఖ్‌చునిగా కనిపించనుందట. ఈ బ్యానర్‌లో మ్యాడ్ డాక్ హార్రర్ కామెడీ యూనివర్స్ సూపర్ పాపులారిటీ ఉందని తెలిసిందే. తాజా టాక్ ప్రకారం ఈ టాప్ బ్యానర్ ఇటీవలే రెండు సినిమాల కోసం దీపికాపదుకొనేను సంప్రదించాయట. అయితే నిర్ణయం తీసుకోవాలంటే మొత్తం స్క్రిప్ట్ కావాలని అడిగినట్టు బీటౌన్ సర్కిల్ సమాచారం.ఇప్పటివరకు అధికారిక ప్రకటన ఏం రాకున్నా.. తాజా వార్తలు గమనిస్తే దాదాపు ఈ సినిమాలు ఫైనల్ అయినట్టేనని అర్థమవుతోంది. ఒకవేళ ఇదే నిజమైతే దీపికా పదుకొనే కెరీర్‌లోనే ఇది కొత్త చాప్టర్ కానుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాజా ప్రాజెక్టులతో మ్యాడ్ డ్యాక్ ఫిలిమ్స్ హార్రర్ కామెడీ యూనివర్స్ మరింత విస్తరించనుందని అర్థమవుతోంది. దీపికాపదుకొనే ప్రస్తుతం ఆట్లీ–అల్లు అర్జున్ కాంబోలో రాబోతున్న ప్రాజెక్టులో నటిస్తోంది. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది.

# త్రివిక్రమ్ రూట్‌లో వెంకీ అట్లూరి.. సూర్య 46 లైన్ ఇదేనన్న జీవీ ప్రకాష్ కుమార్



కోలీవుడ్ యాక్టర్ సూర్య బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి వెంకీ అట్లూరితో చేస్తున్న సూర్య 46 . సూర్య సరసన ప్రేమలు ఫేం మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తుండగా.. సీనియర్ నటి రవీనా టాండన్ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.ఈ మూవీ అప్‌డేట్స్ ఎప్పుడెప్పుడొస్తాయా అని ఎదురు చూస్తున్న వారి కోసం జీవి ప్రకాశ్ కుమార్ అదిరిపోయే హింట్ ఇచ్చేశాడు. వెంకీ అట్లూరి ఈ సారి డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ రూట్‌ను ఫాలో అవుతున్నాడు. సూర్య 46 అల వైకుంఠపురం లైన్‌లో సాగుతుందని, ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అని.. కలర్‌ఫుల్‌గా, ఎమోషనల్ ఎలిమెంట్స్, మ్యూజికల్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతుందని జీవి ప్రకాశ్ కుమార్ తాజా ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చేశాడు.అంతేకాదు తాజా సమాచారం ప్రకారం ఊటీలో వచ్చే గ్రాండ్ ఫ్యామిలీ సెలబ్రేషన్ సాంగ్‌ను శేఖర్ మాస్టర్ కంపోజ్ చేశాడు. డిసెంబర్ 3 లోపు ఊటీ షెడ్యూల్ పూర్తి కానుండగా.. మొత్తం షూటింగ్ డిసెంబర్ చివరికల్లా కంప్లీట్ అవనుందని సమాచారం.కాగా ఇటీవలే సూర్య టీం చిత్రీకరణలో భాగంగా యూరోపియన్ కంట్రీ బెలారస్‌కు వెళ్లిందని ఈ షెడ్యూల్‌లో సూర్య అండ్ టీంపై వచ్చే యాక్షన్ సీక్వెన్స్‌తోపాటు ఓ పాటను చిత్రీకరించారని వార్తలు కూడా వచ్చాయి. సూర్య 46లో సీనియర్ నటి రాధికాశరత్ కుమార్, తమిళ నటి భవాని శ్రే కీలక పాత్రల్లో నటిస్తున్నారు.సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ , ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశి, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో సూర్య టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

# ఫ్యామిలీ ఆడియెన్స్‌కు కనెక్ట్ అయ్యేలా..? వెంకీ- త్రివిక్రమ్ మూవీ టైటిల్ ఇదే..!



నువ్వు నాకు నచ్చావ్ సినిమా తర్వాత వెంకటేశ్ , త్రివిక్రమ్ శ్రీనివాస్ క్రేజీ కాంబోలో ఫుల్ లెంగ్త్ సినిమా రాబోతుందని తెలిసిందే. ఈ చిత్రంలో కేజీఎఫ్ ఫేం శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. చాలా రోజుల తర్వాత ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ తెరపైకి వచ్చింది.ఈ చిత్రానికి బంధు మిత్రుల అభినందనలతో టైటిల్‌ను పరిశీలిస్తున్నారన్న వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. త్రివిక్రమ్ టీం ఈ టైటిల్‌నే ఫైనల్ చేసిందని.. అధికారిక ప్రకటన త్వరలోనే ఉండబోతుందని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. ఈ చిత్రాన్ని మిడ్ డిసెంబర్‌లో షురూ చేయనున్నారట. వెంకటేశ్ ప్రస్తుతం మన శంకర వర ప్రసాద్ గారు సినిమాలో చిరంజీవితో కలిసి ఓ పాట షూట్‌లో పాల్గొంటున్నట్టు సమాచారం. ఈ షెడ్యూల్ పూర్తయితే త్రివిక్రమ్ ప్రాజెక్టుపై ఫోకస్ పెట్టబోతున్నాడట వెంకీ మామ. హారిక, హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్నాడు. పూర్తి వివరాలపై త్వరలోనే క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్.కాగా త్రివిక్రమ్ మరోవైపు అల్లు అర్జున్‌తో మైథలాజికల్ ఫిల్మ్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబోలో వచ్చే సినిమా పూర్తయిన తర్వాత త్రివిక్రమ్ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుందట.